


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:308 బుధవారం 31-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## కోనసీమ కొబ్బరి రైతు

# కన్నీరు కదిలించింది

- 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ తో వస్తామని చెప్పాం
- 35 రోజుల్లోనే శంకరగుప్తం డ్రెయిన్ ఆధునికీకరణకు అడుగులు వేశాం
- ముక్కోటి పర్వదినాన సమస్యకు పరిష్కారం చూపడం ఆనందంగా ఉంది
- రైతుల ఆవేదన మనసుతో విని నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు
- కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుంది
- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునీకరణ పనులను వర్చువల్ గా శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- రూ. 20.77 కోట్లతో డ్రెయిన్ ఆధునికీకరణ



**అమరావతి, డిసెంబర్ 30: (లక్ష్యం న్యూస్).**
అన్నం పెట్టే రైతుకు అండగా నిలబడుతుంది కూటమి ప్రభుత్వం. మన రాష్ట్రం రైతు కన్నీరు పెట్టని రాష్ట్రంగా ఉండాలన్నది కూటమి ఆకాంక్ష. ఆ దిశగా అడుగులు వేస్తున్నాము. గత నెలలో రాజోలు పర్యటనకు వెళ్లినప్పుడు సముద్రం పోటుతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఏ విధంగా సమస్యగా మారి కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయో చూశారు. మరో కొబ్బరి చెట్టు దెబ్బతినక ముందే ఈ సమస్యను పరిష్కరించాలని నిర్ణయించుకున్నా. ముక్కోటి ఏకాదశి రోజున శంకరగుప్తం డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. కోనసీమ కొబ్బరి రైతుల సమస్య తెలియజేసిన వెంటనే మనసుతో విని తక్షణం స్పందించి నిధులు మంజూరు చేయించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి కోనసీమ రైతాంగం తరపున ధన్యవాదాలు తెలిపారు. సుబ్రహ్మణ్య షష్ఠి రోజు సమస్య తెలుసుకుని.. ముక్కోటి ఏకాదశి నాటికి పరిష్కరించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు గారు ఈ కార్యక్రమంలో వర్చ్యువల్ గా పాల్గొన్నారు. రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ శంకరగుప్తం నుంచి పాల్గొన్నారు. రూ. 20.62 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ 8.50 కిలోమీటర్ నుంచి 16.50 కిలోమీటర్ వరకు ద్వారా పూడిక తీత పనులు, డ్రెయిన్ మొదలైన ప్రాంతం నుంచి 14.50 కిలోమీటర్ వరకు ఇరువైపులా గట్లు పటిష్టపరచడం తదితర పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిశీలన చేసేందుకు రాజోలు నియోజకవర్గం కేశవదాసుపాలెం వచ్చినప్పుడు తలలు వాల్చిన కొబ్బరి తోటలు చూస్తే బాధ కలిగింది. రెండు దశాబ్దాల రైతుల ఆవేదన స్వయంగా విన్నాను. సుమారు లక్షన్నర చెట్లు మోడుబారిపోయిన విషయం తెలుసుకుని కలత చెందాను. కొబ్బరి తోటలు లేని కోనసీమను ఊహించలేం. అక్కడ పరిస్థితి చూసి తిరిగి వచ్చిన వెంటనే సమస్యను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లా. 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి ఒక యాక్షన్ ప్లాన్ అవసరం అని వివరించా. ఆయన సకాలంలో స్పందించి ఈ రోజున 35 రోజుల్లోపే రూ. 20.77 కోట్లు కేటాయించి ముక్కోటి ఏకాదశి పర్వదినాన పనులు ప్రారంభించే అవకాశం కల్పించారు.

**- డ్రెయిన్ ఆక్రమణలపై అధికారులు దృష్టి సారించాలి**
డ్రెయిన్ ఆధునికీకరణ చేయడంతో పాటు డ్రెయిన్ ఆక్రమణలు ఉన్న విషయం మా దృష్టికి వచ్చింది. శంకరగుప్తం డ్రెయిన్ లో 250 ఎకరాలు అన్యాక్రాంతం అయినట్టు తెలిసింది. ఈ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి. నవంబర్ 26న కేశవదాసుపాలెంలో పర్యటించినప్పుడు తక్షణ ఉపశమన చర్యల ఆవశ్యకతను గుర్తించాం. ఫైలు ముఖ్యమంత్రి గారి కార్యాలయంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల ముందు ఉంచాం. ఆర్థిక పరిస్థితి చూస్తే ఈ ఏడాది బడ్జెట్ కేటాయించేందుకు నిధుల సమస్య ఉంది. అలాంటి పరిస్థితుల్లో కూడా కోనసీమ కొబ్బరి రైతుల సమస్యను ప్రాధాన్యతాంశంగా స్వీకరించి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నిధులు మంజూరు చేయించుకోగలిగాం. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

**- నాడు కౌలు రైతుల కుటుంబాలకు భరోసా..**
పది మందికి అన్నం పెట్టే రైతుకు కష్టం వస్తే చాలా బాధ కలుగుతుంది. గతంలో ఒక ముక్కోటి ఏకాదశి రోజున శ్రీ నాదెండ్ల మనోహర్ గారు కౌలు రైతుల ఆత్మహత్యల అంశాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. ఆ రోజున కౌలు రైతుల కుటుంబాలకు ఎంత మేరకు సహాయం చేయగలం, వారి బతుకులకు భరోసా ఇవ్వాలని ఆలోచన నుంచే కౌలు రైతు భరోసా యాత్ర అనే గొప్ప కార్యక్రమం మొదలయ్యింది. అదే రోజు ఓ సినిమా ఒప్పుకొని, అప్పుడు వచ్చిన అడ్వాన్స్ డబ్బు రూ. 5 కోట్లను కౌలు రైతుల కోసం ఇచ్చేసి కౌలు రైతు భరోసా యాత్ర ప్రారంభించాం. మరికొందరు దాతల సహకారంతో ఆనాడు రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది కౌలు రైతులను ఆదుకోగలిగాం.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు వర్చువల్ గా శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్న పవన్ కళ్యాణ్ వర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు . శంకర గుప్తంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు.
- కోనసీమ కొబ్బరి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శ్రీకారం.
- రాజోలు పర్యటనలో 45 రోజుల్లో శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఉపముఖ్యమంత్రి . 35 రోజుల్లోపే సమస్యకు పరిష్కారం చూపిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**- రైతుల కోసం ఎన్నో చేస్తున్నాం**
కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో చేస్తుంది. త్వరలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయబోతున్నాం. ఆ దిశలోనే ఇప్పుడు శంకరగుప్తం డ్రెయిన్ కి రూ. 20.77 కోట్లతో ఊపిరిపోయబోతున్నాం. శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణతో వందలాది మంది కొబ్బరి రైతులకు ఉపసమనం కలుగుతుంది. ఇప్పటి వరకు జరిగిన నష్టాన్ని పూడ్చలేకపోయినా.. భవిష్యత్తు నష్టాన్ని నివారించేందుకు ఆధునికీకరణ పనులు ఉపయోగపడతాయి. ఈ కార్యక్రమానికి సహకరించిన జలవనరులశాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు గారికి, ఆర్థిక మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారికి కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో డ్రెయిన్లు, పంట కాలువల ఆధునీకరణకు సుమారు రూ. 4 వేల కోట్లు అవసరం అని గత పర్యటనలో అధికారులు చెప్పారు. కోనసీమ ప్రాంతంలో డ్రెయిన్లపై నీటిపారుదలశాఖ నిపుణులు బి.సి. రోశయ్య రిపోర్టుపై అధ్యయనం చేస్తున్నాం. నివేదిక వచ్చిన వెంటనే మంత్రివర్గంలో చర్చించి డ్రెయిన్ల ఆధునీకరణ అంశాన్ని ముందుకు తీసుకువెళ్తాం. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, ముఖ్యంగా కోనసీమ కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది. కోనసీమలో కోకోనట్ బోర్డు ఏర్పాటు అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## లోక్‌భవన్ సిబ్బందికి సీపీఆర్ శిక్షణ కార్యక్రమం

**విజయవాడ:(లక్ష్యం న్యూస్).**
ప్రభుత్వ సిబ్బందిలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని మరియు ప్రాణరక్షణ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో, లోక్‌భవన్, విజయవాడ సిబ్బందికి సీపీఆర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ %ు% భారతీయ రీసస్సిటేషన్ కౌన్సిల్ ఫెడరేషన్ సహకారంతో నిర్వహించింది. కార్యక్రమం యొక్క ప్రధాన థీమ్'CPR - Everyone Can Do It, Make Every Citizen a Life Saver ఈ కార్యక్రమానికి డా. పి. చంద్రశేఖర్, వైస్ ఛాన్సలర్, డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రాణాధార శిక్షణను కేవలం వైద్య సిబ్బందికే పరిమితం చేయకుండా, సమాజంలోని ప్రతి పౌరుడికి విస్తరించాలనే విశ్వవిద్యాలయ దృష్టిని వివరించారు. అలాగే, %×=జఖీ% చైర్మన్ డా. ఎస్.ఎస్.సి. చక్రరావు, వైద్యేతర సిబ్బందికి రీసస్సిటేషన్ శిక్షణ ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఈ శిక్షణను రెండు విడతలుగా నిర్వహించగా, మొత్తం 100కు పైగా లోక్‌భవన్ సిబ్బందికి శిక్షణ అందించబడింది. కార్యక్రమంలో ఇంటరాక్టివ్ లెక్చర్లు, మరియు మానెకిన్‌లపై సీపీఆర్ ప్రాక్టీస్ నిర్వహించబడింది. దీని ద్వారా పాల్గొన్నవారికి అత్యవసర పరిస్థితుల్లో స్పందించే ఆత్మవిశ్వాసం పెరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కె. సుశీల, రిజిస్ట్రార్, ఏపీ నర్సింగ్ అండ్ పారా మెడికల్ కౌన్సిల్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం ద్వారా డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, సీపీఆర్ పరిజ్ఞానం కలిగిన సమాజాన్ని నిర్మించడంలో, అలాగే ప్రతి పౌరుడిని ప్రాణరక్షకుడిగా తీర్చిదిద్దడం ద్వారా "చైన్ ఆఫ్ సర్వైవల్"ను బలోపేతం చేయడంలో తమ నిబద్ధతను మరింత స్పష్టంగా చాటింది.

# ఇటు సంక్షేమ పథకాలు..
# అటు అభివృద్ధి పరుగులు

8

- 2025 లో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం
- సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ తో 2025లో కూటమి పాలన
- సుపరిపాలనతో బ్రాండ్ ఇమేజ్.... ప్రభుత్వ చొరవతో లక్షల కోట్ల పెట్టుబడులు
- పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో ఆశలకు నాంది
- నాడు భూముల కబ్జా... నేడు రాజ ముద్రతో దర్జా
- సంస్కరణల బాట పట్టిన విద్యా-వైద్య రంగాలు...ఇరిగేషన్ లో మార్పులు
- అద్భుత వేగంతో అమరావతి... పూర్తి దిశగా పోలవరం
- 2025లో నాయుడు గిరీని పరిచయం చేసిన సీబీఎన్
- 2025లో ఉషోదయం... ఇక 2026లో నవోదయం
- కొత్త ఏడాదిలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం
- ప్రజల ఆశలను నెరవేర్చిన 2025.... ఆకాంక్షలు తీర్చేలా 2026


**అమరావతి, డిసెంబర్ 30: (లక్ష్యం న్యూస్).**
2025 ఏడాదిలో కూటమి ప్రభుత్వం అద్భుతమైన విజయాలు సాధించింది. ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ హామీలను నెరవేర్చింది. చెప్పని అంశాలను ప్రజలకు అందించింది. విభజనను మించిన విధ్వంసాన్ని 2019-2024 మధ్య కాలంలో గత పాలకులు చేశారు...ప్రజలు అనుభవించారు. 2024 ఎన్నికల్లో అద్భుత విజయం తర్వాత ఏర్పాటైన కూటమి ప్రభుత్వానికి తొలి ఆరు నెలలు అస్తవ్యస్తమైన వ్యవస్థలను సరి చేయడానికే కాలం సరిపోయింది. పూర్తి స్థాయి బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టలేనంత రీతిలో అన్ని వ్యవస్థలను నాశనం చేసేసింది నాటి వైసీపీ ప్రభుత్వం. దీంతో విభజన తర్వాత రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి నాటి ప్రభుత్వం శ్రమించిన దానికంటే రెండింతలు ఎక్కువగా శ్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత 2025 తొలి నాళ్లల్లో రాష్ట్రంలోని వ్యవస్థలు నెమ్మదిగా గాడిలో పడ్డాయి. అప్పటి నుంచి రాష్ట్రంలో సంక్షేమాన్ని... అభివృద్ధిని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టించింది. కనీ వినీ ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే కొన్ని సంక్షేమ పథకాలను ప్రారంభించినా...

## అద్దంకి, కందుకూరు నియోజకవర్గాల ప్రజల

# ఆకాంక్ష నెరవేరింది

- ప్రతి చిన్న విషయంపై రాద్దాంతం చేయటం వైసీపీకి అలవాటుగా మారిపోయింది
- ఏ ధర్మాన్నైనా కాపాడేది కూటమి ప్రభుత్వమే
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ మీడియా సమావేశం

**మంగళగిరి (లక్ష్యం న్యూస్).**
ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలపడం ఎంతో సంతోషదాయకమైన నిర్ణయమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన మంత్రి గారు.. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్ర క్యాబినెట్ జిల్లాలను పునర్విభజన చేయడం జరిగిందన్నారు. పాదయాత్రలో లోకేష్ గారు ఇచ్చిన హామీ ప్రకారం కందుకూరు, అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలిపినట్లు పేర్కొన్నారు. 2012 నుంచి వస్తున్న ప్రజల డిమాండ్ మేరకు అద్దంకి ప్రాంత ప్రజల రెవెన్యూ, ఇతర సమస్యలు సులభంగా పరిష్కరించేందుకు అద్దంకి, రెవెన్యూ డివిజన్‌ను ఇచ్చినందుకు చంద్రబాబు నాయుడు గారికి, లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు అద్దంకి నియోజక వర్గం.. బాపట్ల జిల్లాలో ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. సమన్వయం లోపంతో దుర్గ గుడిలో కరెంట్ నిలిపివేత విజయవాడ కనక దుర్గ ఆలయ అధికారుల సమన్వయ లోపం కారణంగా గుడిలో కరెంట్ నిలిచిపోయిందని పేర్కొన్నారు. కరెంట్ కేవలం 10



నిమిషాలు మాత్రమే నిలిచిందని.. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో తప్పు చేసిన అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. దుర్గ గుడి అధికారులతో ఇవాళ ఉదయమే మాట్లాడినట్లు తెలిపారు. జనవరి 6,7 తేదీలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారు ఆధ్వర్యంలో దుర్గ గుడి ఈవో, ముఖ్య అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజల మనోభావాలతో ముడిపడిన ఈ అంశంలో ఇకపై ఎటువంటి లోపం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. సమన్వయ లోపం వల్ల జరిగిన ఈ చిన్న పొరపాటును పట్టుకొని రాజకీయ విమర్శలు చేయడం సభ్యత కాదని హితవు పలికారు. ప్రతి సాధారణ విషయాన్ని కూడా రాజకీయ అవసరాలకు వినియోగించుకోవడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిపోయిందని విమర్శించారు. ఏ ధర్మాన్నైనా కాపాడేది కూటమి ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

# వైద్య సిబ్బంది,
## ప్రజల తీరు మారాలి

- ఆరోగ్య భద్రత నవ సంవత్సరంలో సంకల్పం కావాలి
- వైద్య సిబ్బంది, రాష్ట్ర ప్రజలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**అమరావతి, డిసెంబర్ 30: (లక్ష్యం న్యూస్).**
సమగ్ర ప్రజారోగ్య భద్రత సాధనకు వైద్యులు, ఇతర సిబ్బంది తీరు మారాలని, దీంతో పాటు ప్రజల ఆచార వ్యవహారాలు, జీవనశైలిలో సమగ్ర మార్పు రావాలని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ దిశగా అందరూ నూతన సంవత్సరం సందర్భంగా సంకల్పం తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు మంత్రి నూతన శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజల బాధ్యత**
ప్రజారోగ్య పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఈ లక్ష్య సాధనకు ప్రజల పూర్తి భాగస్వామ్యం కీలకమని మంగళవారంనాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, నివాస ప్రాంతాల్లో పారిశుధ్యం, ఆరోగ్యకరమైన జీవన విధానం పట్ల ప్రజలు శ్రద్ధ వహించాలని మంత్రి కోరారు. వేగంగా విస్తరిస్తున్న మధుమేహం(బ్లడ్ షుగర్), రక్తపోటు(బ్లడ్ ప్రెషర్), క్యాన్సర్ వంటి అసంక్రమణ(నాన్ కమ్యునకబుల్ డిసీజెస్) వ్యాధులకు అరికట్టడానికి ప్రజల జీవన విధానంలో సమగ్ర మార్పుల అవసరాన్ని మంత్రి నొక్కివక్కాణించారు. ఆరోగ్యకరమైన ఆహారం, నిత్య వ్యాయామం, యోగా మరియు ధ్యానం ప్రక్రియల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజలు దృష్టి పెట్టాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. డయేరియా, విషజ్వరాలు వంటి సంక్రమణ వ్యాధులు(కమ్యునకబుల్ డిసీజెస్) నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం ఎంతో ప్రధానమని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ విషయాల్లో ప్రజలు ప్రజల నిర్లక్ష్యం, అజాగ్రత్త వలన ప్రభుత్వ ప్రయత్నాలు పూర్తి స్థాయిలో ఆశించిన మేర ఫలితాలు ఇవ్వడం లేదని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

**వైద్యులు, సిబ్బంది పాత్ర**
ప్రభుత్వాసుపత్రుల్లోని వైద్యులు, ఇతర సిబ్బంది విధుల నిర్వహణలో వెల్లడవుతున్న కొన్ని లోపాల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, ఆశించిన ఫలితాలు రావాలంటే వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది దృక్పథాల్లో మార్పులు రావాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.
గత 19 నెలలుగా కూటమి ప్రభుత్వం ప్రయత్నాలతో కొంత మార్పు స్పష్టంగా వచ్చిందని, ఈ మార్పును మరింత విస్తృతంగా, లోతుగా సాధించాలని మంత్రి అభిప్రాయపడ్డారు. వైద్యులు, ఇతర సిబ్బంది రోగుల పట్ల సానుభూతి, సంవేదనతో వ్యవహరించాలని, వ్యాధులబారిన పడిన రోగుల ముఖాల్లో చిరునవ్వే వారి లక్ష్యం కావాలని, రోగులకు సేవచేయడం తమకు లభించిన ఒక మహత్తర అవకాశంగా భావించాలని మంత్రి సూచించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా అందరూ సమిష్టి కృషి చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు

## పొదిలిలో వ్యాపారితో పోలీసుల ఘర్షణ

## ఘటనపై చర్యలకు సీఎం ఆదేశాలు

- పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలకు డీజీపీకి స్పష్టీకరణ
- ఇప్పటికే ఎస్ఐను విఆర్ కు పంపామని తెలిపిన అధికారులు
- ప్రజల గౌరవానికి భంగం కలిగేలా ఎవరూ ప్రవర్తించకూడదన్న ముఖ్యమంత్రి

**అమరావతి:(లక్ష్యం న్యూస్).** ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో స్థానిక వ్యాపారికి, పోలీసులకు జరిగిన ఘర్షణపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. స్థానిక ఎస్ఐ అకారణంగా దాడి చేశారనే వ్యాపారుల ఆరోపణపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళ్తే... పొదిలి పట్టణంలో అవినాష్ అనే వ్యాపారికి, పట్టణ ఎస్సై వేమనకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ నెల 24వ తేదీన సాయంత్రం 5 గంటల సమయంలో షాప్ వద్ద లారీ నుంచి ఎరువులను అన్లోడ్ చేసే క్రమంలో వెంటనే లారీని అక్కడ నుంచి తొలగించాలని పోలీసులు కోరిన సందర్భంలో వివాదం రేగింది. తరువాత రోజు క్రిస్మస్ పండగ సందర్భంగా రోడ్లపై రద్దీ కారణంగా ట్రాఫిక్ ను క్లియర్ చేసే క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ సందర్భంలో తమపై లాఠీతో దాడి చేశారని అవినాష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఎస్ఐపై ఆరోపించారు. దీనిపై వ్యాపార వర్గాలు తీవ్ర అభ్యంతరం వక్తం చేస్తూ ఆందోళన చేయడంతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాయి. ఘటనపై ప్రాథమిక విచారణ జరిపిన జిల్లా ఎస్పీ ఎస్ఐ వేమనను విఆర్ కు పంపుతూ రెండు రోజుల క్రితం ఆదేశాలు ఇచ్చారు. ఘర్షణకు కారణాలు, పోలీసుల చర్యలు, వ్యాపార వర్గాల ఆందోళనపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంమంత్రి వంగలపూడి అనితతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు.

## ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం దూండి రాకేష్ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్

**పొదిలి , (లక్ష్యం న్యూస్).**
రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగినా రాజకీయ కుట్రలు చేయడమే పనిగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. ప్రకాశం జిల్లా పొదిలి మండలంలో దాడికి గురైన ఆర్యవైశ్య యువకుడిని పరామర్శించాను. ఈ సంఘటన జరిగిన వెంటనే కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా స్పందించి సంబంధిత ఎస్ఐని వీఆర్‌కు పంపడం అభినందనీయం. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టడం వల్ల ఆర్యవైశ్యలల్లో కూటమి ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెరిగిందని తెలిపారు. ఆర్యవైశ్యుల భద్రతకు కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మరోసారి రుజువైంది.. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి రోశయ్య గారి విగ్రహానికి పూలమాలలు వేయని వైసీపీ నేతలు ఈరోజు ఆర్యవైశ్యుల గురించి మాట్లాడడం సిగ్గుచేటు. తమ స్వార్థ రాజకీయాల కోసం ఆర్యవైశ్యులను తాకట్టు పెట్టినవారే ఈరోజు వారి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. వైసీపీ పాలనలో ఒంగోలులో ఆర్యవైశ్య నాయకుడు సోమిశెట్టి సుబ్బారావు గుప్తాపై వైసీపీ కార్యకర్తలు దాడి చేసి, దానిని మొబైల్‌లో చిత్రీకరించినా కనీసం చర్యలు తీసుకోలేదని గుర్తు. అలాగే తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వార్డు సమస్యల చర్చ సందర్భంగా ఆర్యవైశ్య కౌన్సిలర్‌పై వైసీపీ కౌన్సిలర్లు దాడి చేసి గాయపరిచిన ఘటనలపై కూడా కేసులు నమోదు చేయలేదు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్యవైశ్యులపై జరిగిన అనేక దాడులపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. అలాగే 'జె-ట్యాక్స్' విధించి ఆర్యవైశ్య వ్యాపారులను తీవ్రంగా దెబ్బతీశారు. ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, న్యాయం, భద్రత విషయంలో రాజీ పడేది లేదని దూండి రాకేష్ స్పష్టం చేశారు.

## మరోసారి పాలక పగ్గాలు చేపట్టిన
# గీతా మందిర ధర్మకర్తల మండలి



**గుంటూరు డిసెంబర్ 30 (లక్ష్యం న్యూస్)**
ఆర్ అగ్రహారం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంతంలోని గీతా మందిర నూతన పాలకవర్గం మంగళవారం కొలువుదీరింది. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులఉత్తర్వుల మేరకు మందిర నూతన పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకారం చేసింది .ఆలయ గీతా మందిర ధర్మకర్తల మండలి పాలక కమిటీ చైర్మన్ గా శ్రీ అభయశ్రీ రత్న ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే సభ్యులుగా ప్రమీల రాణి ,రమేష్ ,హరీష్, శ్రీమాన్, సురేష్, వెంకటేశ్వరరావు ,వసుంధర తదితరులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అర్బన్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు రవి యుగంధర్ వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. గత మూడేళ్లుగా గీతా మందిర అభివృద్ధికి కృషిచేసి, మరోసారి మూడేళ్లపాటు పాలకవర్గ పగ్గాలు చేపట్ట డం హర్షదాయకమన్నారు. భవిష్యత్తులోమందిర అభివృద్ధికి మరింతపాటుపడాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా రత్న ప్రసాద్, వైస్ చైర్మన్ గౌరీ శంకర్ మాట్లాడారు. గీతా మందిరఅభివృద్ధికి గత మూడేళ్లలో తమ వంతు కృషి సాగించేయమన్నారు. రాబోయే కాలంలో గీతా మందిర కళ్యాణ మండపాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తమ సొంత డబ్బు పది లక్షలు వెచ్చించి అభివృద్ధికి పాటుపడినట్లు వెల్లడించారు. కళ్యాణ మండపం తో పాటు పరిసర ప్రాంతాల్లో పార్కింగ్, అధునాతనంగా అభివృద్ధి పనులను, సౌకర్యాలను కల్పించనున్నట్లు అభయశ్రీ రత్న ప్రసాద్ ,గౌరీ శంకర్ వివరించారు. గీతా మందిర అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా
## వైకుంఠ ముక్కోటి ఏకాదశి వేడుకలు.
## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ నెలవల.



**లక్ష్యంన్యూస్ (నాయుడుపేట) డిసెంబర్-30**
తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు నగర్ లో వెలసి ఉన్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.వైకుంఠ ఏకాదశి వేడుకల్లో మంగళవారం పాల్గొన్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ పూజారులు స్వామివారికి పూజలు చేసి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తోపాటు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కామిరెడ్డి రాజారెడ్డి,టిడిపి నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మైలారి రాజశేఖర్,జలంధర్,కౌన్సిలర్ పి. చంద్రారెడ్డి,పలువురు నాయకులను ఆశీర్వదించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## తిరుమల శ్రీవారి సన్నిధిలో గౌరవ మైలవరం శాసనసభ్యులు
## శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్



**ఎన్టీఆర్ జిల్లా మైలవరం... లక్ష్యం ప్రతినిధి**
30.12.2025 మంగళవారం నాడు వైకుంఠ ఏకాదశి పర్వదినం ను పురస్కరించుకొని గౌరవ మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారు సకుటుంబ సమేతంగా తిరుమల వెళ్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తరించినారు.
ఆయన స్వామివారిని మైలవరం నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాల తో అష్టైశ్వర్యాల తో సంతోషంగా దేదివ్యమానం గా వెలుగొందాలని స్వామివారిని వేడుకున్నారు.

## క్యాన్సర్ బాధితుడుకు ఇప్పటం జనసేన చేయూత
### - క్యాన్సర్ తో పోరాడుతున్న ఇప్పటం గ్రామస్థుడు కంఠమనేని భాస్కర్ కు ఆర్థిక సహాయం
### - ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుండి వైద్యానికి ఏర్పాట్లు చేపిస్తాం అని హామీ



**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**
కంటమనేని భరత్ కుమార్( క్యాన్సర్ పేషంట్ ) వారి కుమార్తె లావణ్య మీడియాతో మాట్లాడుతూ మా కుటుంబ పరిస్థితి బాగోలేదని, ఆర్థిక సహాయం చేయమని కోరగా ఇప్పటం గ్రామస్తుడు (జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోనల్ మెంబర్ ) తిరుమలశెట్టి నరసింహారావు జనసేన అధ్యక్షులు కొణెదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గ్రామ కమిటీ సభ్యులు సమక్షంలో 10,000/- రూ ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

# ఫెడ్ బ్యాంక్ మోసాలను అరికట్టండి
## ఆత్మహత్యకు పాల్పడకుండా కాపాడండి

**గుంటూరు డిసెంబర్ 30 (లక్ష్యం న్యూస్).**
మూడు నెలలకు ఒకసారి బ్రాంచ్ అడ్రస్సులను మారుస్తూ ఖాతాదారులను మోసగిస్తున్న ఫెడ్ బ్యాంక్ హౌసింగ్ లోన్స్ సంస్థపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నిడుముక్కల గ్రామానికి చెందిన బ్యాంకు ఖాతాదారు పిడికెటి సాంబశివరావు డిమాండ్ చేశారు. స్పందించకపోతే ఆత్మహత్య తప్పదని హెచ్చరించారు. మంగళవారం అరండల్ పేట ఎనిమిది బై ఒకటవ లైన్ లోని మూడవ అంతస్తులో ఉన్న ఫెడ్ బ్యాంక్ హౌసింగ్ లోన్ సంస్థ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. బ్యానర్ ,ప్లకార్డు చేత భూని బ్యాంకు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తాను, తన తండ్రి బ్యాంక్ హౌసింగ్ లోన్ సంస్థ నుండి 180నెలల పాటు ఈఎంఐ రూపంలో 26 లక్షల రూపాయలు హౌసింగ్ లోన్ తీసుకున్నామన్నారు. ఇప్పటికే 23 లక్షలు కట్టామని చెప్పారు .అయితే ఏడాది క్రితం తన తండ్రి చనిపోవడంతో మిగతా డబ్బులు కట్టి ఇళ్ల పత్రాలు తీసుకునేందుకు వెళితే, ఫెడ్ బ్యాంకు అధికారులు, సిబ్బంది ,యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. లోనుకు రెండున్నర లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఉన్నప్పటికీ రెన్యువల్ లో అది లేదంటూ ముప్పు తిప్పులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మరో 20 ,30 లక్షలు కట్టాలంటూ కాకి లెక్కలు చూపుతూ ,ఇళ్ల పత్రాలు ఇవ్వకుండా ,కాళ్ల చెప్పులు అరిగేలా తిప్పుతున్నార న్నారు .తనకు తెలియకుండానే, తన సంతకం లేకుండానే మరో 18శీ నెలలపాటు లోన్లు రెన్యువల్ చేసి, తనకు తీరని అన్యాయం చేశారని వాపోయారు. ముంబై కేంద్ర శాఖలోనూ ,హైదరాబాద్ శాఖల బ్యాంక్ అధికారులను ఇదే విషయం ప్రశ్నించగా, వారు తాము మారామనడంతో సమాధానం లేదన్నారు. గుంటూరులో మూడు, ఆరు నెలలకు ఒకసారి బ్రాంచులు మారుస్తూ ,అడ్రస్సులు కూడా తెలియకుండా కస్టమర్లను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తాను పది లక్షల రూపాయలు వాస్తవంగా కట్టాలన్నారు. ఆ మేరకుకడతానంటూ చెప్పి నా, తన తండ్రిని తీసుకురమ్మంటున్నారని, చనిపోయిన తండ్రి ఎలా వస్తాడని సాంబశివరావు ప్రశ్నించారు. తనలాగే పేద, మధ్యతరగతి కస్టమర్లు చాలామంది ఉన్నారని ,ఇదే పందా లో



మోసపోతున్నారని, వారంతా అప్రమత్తమై ఫెడ్ బ్యాంక్ దురాగతగాలను అరికట్టేందుకు ముందుకు రావాలన్నారు. బ్యాంకు చేసిన మోసంతో తాను ఆత్మహత్యకు సిద్ధమయ్యన న్నారు . బ్యాంకు మోసంతో ఈపరిస్థితి ఏర్పడిందని అన్నారు. మనస్థాపంతో తాను ,తన కుటుంబం ఆత్మహత్యకు పాల్పడితే ఫెడ్ బ్యాంక్ హౌసింగ్ లోన్ సంస్థ మాత్రమే బాధ్యత వహించాలని సాంబశివరావు హెచ్చరించారు.

## మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకం
## 12 మందితో ట్రస్ట్ బోర్డు

**మంగళగిరి డిసెంబర్ 30( లక్ష్యం న్యూస్ )**
మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి వారి ట్రస్ట్ బోర్డు కు 12 మంది సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం జీఓ విడుదలు చేసింది. మల్లాది వేదావతి, బుల్లా ఉమామహేశ్వరరావు, భీమవరపు శేషీ రెడ్డి, మాగేటి కృష్ణకుమారి, మేకల మోహనరావు, పేరం లీలావతి, కే పూర్ణచంద్రరావు, గుర్రపు శాల శ్రీలక్ష్మి, సిహెచ్ వీర వెంకట సత్యనారాయణ, దామర్ల నాగలక్ష్మి, తులిమిల్లి రామకృష్ణ, రుద్ర త్రిశూల ను సభ్యులుగా నియమించారు. జనరల్ కేటగిరీలో మరొక సభ్యుని నియామకానికి అవకాశం ఉందని ఈ ప్రక్రియ తర్వాత పూర్తి చేస్తామని పేర్కొన్నారు.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Endowments Department - Sri Lakshmi Narasimha Swamy Temple, Mangalagiri (T&M), Guntur District – Constitution of Board of Trustee- Orders –Issued.

REVENUE (ENDOWMENTS.II) DEPARTMENT

G.O.RT.No. 1641 Dated: 30-12-2025

Read:

From the Commissioner of Endowments, AP., Vijayawada
e- file.No.COE-14021(31)/101/2025-D-SEC-ENDOWMENTS

***

ORDER:

In exercise of the powers conferred under Sub-section (1) of Section 15 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987, Government hereby constitutes a Board of Trustee to Sri Lakshmi Narasimha Swamy Temple, Mangalagiri (T&M), Guntur District with the following members:-

| Sl.No | Name of the Applicant | Proposed Post |
|---|---|---|
| 1 | Smt. Malladi Vedavathi, W/o. N.S.K.S. Venkateswara Sarma | Member |
| 2 | Sri Balla Uma Maheswara Rao, S/o. Pedda Balaiah | Member |
| 3 | Sri Bhimavarapu Seshi Reddy, S/o. Venkata Reddy | Member |
| 4 | Smt. Majeti Krishna Kumari, W/o. Surya Venu Gopala Krishna | Member |
| 5 | Sri Mekala Mohana Rao, S/o. Ramaiah | Member |
| 6 | Smt. Peram Leelavathi, W/o. Yedukondalu | Member |
| 7 | Sri Kokkerapati Purnachandra Rao, S/o. Venkata Ramaiah | Member |
| 8 | Smt. Gurrapusala Sri Lakshmi, W/o. Srinivasa Rao | Member |
| 9 | Sri Chelluri Veera Venkata Satyanarayana, S/o. Maheswara Rao | Member |
| 10 | Smt. Damarla Nagalakshmi, W/o. Siva Rama Krishna | Member |
| 11 | Sri Tullimilli Rama Krishna, S/o. Sambasiva Rao | Member |
| 12 | Smt. Rudru Trisula, W/o.Srinu | Member |

2. Sri Deevi Anantha Padmanabha Charyulu, Archaka shall be an Ex-Officio Member to the Trust Board of Sri Lakshmi Narasimha Swamy Temple, Mangalagiri (T&M), Guntur District as per the second proviso of the sub-section (2) section 15 of Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (30/87).Further, one vacancy of member that comes under General Category is kept vacant.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Endowments Department - Sri Mavulamma Ammavari Devasthanam, Bhimavaram Town, West Godavari District – Constitution of Board of Trustees- Orders –Issued.

REVENUE (ENDOWMENTS.II) DEPARTMENT

G.O.RT.No. 1640 Dated: 30-12-2025

Read:

From the Commissioner of Endowments, AP., Vijayawada
e- file.No.COE-12025(31)/189/2025-B-SEC-ENDOWMENTS

***

ORDER:



In exercise of the powers conferred under Sub-section (1) of Section 15 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987, Government hereby constitutes a Board of Trustees to Sri Mavulamma Ammavari Devasthanam, Bhimavaram Town, West Godavari District with the following members:-

| Sl.No | Name of the Applicant | Proposed Post |
|---|---|---|
| 1 | Sri Bondada Nagabhushanam | Member |
| 2 | Sri Ramayanam Srinivasa Rao | Member |
| 3 | Smt.Vudisi Manikanta Meenakshi | Member |
| 4 | Sri Athikela Anjaneya Prasad | Member |
| 5 | Smt.Gudisi Janaki Naga Sirisha | Member |
| 6 | Smt.Karempudi Adilakshmi | Member |
| 7 | Sri Arasavalli Bala Subramanyam | Member |
| 8 | Sri Mirtihpati Gunneswara Rao | Member |
| 9 | Smt.Malluvalasa Lakshmi Nirmala | Member |
| 10 | Smt.Gontthina Ramana | Member |
| 11 | Smt.Yanda Satyavathi | Member |
| 12 | Sri Indukuri Subrahmanya Raju | Member |
| 13 | Sri Papolu Yedukondalu | Member |

2. Sri M.Mallikarjuna Sarma, Pradhana shall be an Ex-Officio Member to the Trust Board of Sri Mavulamma Ammavari Devasthanam, Bhimavaram Town, West Godavari District as per the second proviso of the sub-section (2) section 15 of Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (30/87).

3. The above trustees shall hold the office for a period of two (2) years with effect from the date of taking the oath of office and secrecy.

## హరే కృష్ణ గోకుల క్షేత్రంలో వైభవోపేతంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**
హరే కృష్ణ గోకుల క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని 30-12-2025న ఎంతో అంగరంగ వైభవంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వారం దర్శనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యేక అలంకరణలతో స్వామివారి లక్షార్చన, కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ రోజున గోకుల క్షేత్రంలో బృందావనంలోని శ్రీ రాధా కృష్ణుల వారు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు శ్రీ రంగనాథ స్వామివారు ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మూడు విగ్రహాల దర్శనం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలలో వేలాదిగా భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా హరే కృష్ణ గోకుల క్షేత్రం ప్రెసిడెంట్ శ్రీ వంశిధర దాస మాట్లాడుతూ “సర్వేజనా సుఖినోభవంతు, లోకా సమస్తా సుఖినోభవంతు” అనే మహావాక్యంతో లోకమంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే కలియుగ ధర్మమైన హరే కృష్ణ మహామంత్ర జపాన్ని “హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరేహరే రామ హరే రామ, రామ రామ హరే హరే”లోక కల్యాణం కొరకు ప్రతి ఒక్కరూ జపించాలని, హరే కృష్ణ జప యజ్ఞాన్ని ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## జనార్ధన స్వామి వారి ఆలయంలో వైకుంఠ ముక్కోటి ఏకాదశి వేడుకలు మరియు ఉత్తర ద్వార దర్శనాలు....!






**కొల్లిపర డిసెంబర్ 30 (లక్ష్యం న్యూస్)**
మండలంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రం కొల్లిపర లో శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి దేవాలయం కు భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం చేసుకున్నందుకు భక్తులు తెల్లవారుజాము నుండే ఆలయానికి పోటెత్తారు. ఆలయ ప్రధాన అర్చకుడు జగన్నాథ ఆచార్యుల ఆధ్వర్యంలో భక్తులకు స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేశారు. వైకుంఠ(ముక్కోటి) ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనాల గురించి ఆలయ ప్రధాన నేర్చుకున్న వారు ఈ విధంగా వివరించారు. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు అని తెలిపారు. ఈరోజు వైకుంఠ వాకిలి తెరుచుకుంటుందని తెలుసుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు అధికంగా విచ్చేస్తారు, శ్రీమహావిష్ణువు గరుడవాహనంపై మూడు కోట్ల మంది దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనం ఇస్తారని, అందుకని ఈ రోజుకు ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందని పండితులు తెలిపారు. విష్ణు పురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా, శ్రీమహావిష్ణువు వారికోసం తన వైకుంఠ ద్వారాలు తెరిచే ఉంచారని, తమ కథ విని వైకుంఠ ద్వారం నుండి వస్తున్న విష్ణు స్వరూపంను చూసిన వారికి వైకుంఠ ద్వార ప్రవేశం కల్పించాలని కోరారు. అందుచేతన ఈరోజున వైకుంఠ ద్వారం తెరిచే విధంగా వైష్ణవ దేవాలయాలలో ద్వారాలు ఏర్పాటు చేశారు. పద్మ





పురాణం ప్రకారం విష్ణువు నుంచి ఉద్భవించిన శక్తి మొర అనే రాక్షసుడుని సంహరించిన రోజున వైకుంఠ ఏకాదశగా పేర్కొన్నారు. ధనుర్మాసం శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్నవారికి వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగిలిన 23 ఏకాదశి లో ఉపవాసం ఉన్నట్లేనని విష్ణు పురాణం చెబుతుంది. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశి లతో సమానమైన పవిత్రతను సద్దరించుకున్న అందువల్ల దీనిని ముక్కోటి ఏకాదశి అంటారు. ముక్కోటి ఏకాదశి నాడే ఆలాహలం, అమృతం రెండు పుట్టాయని, ఈరోజు మీ శివుడు ఆలాహలం మింగాడని, మహాభారతంలో భగవద్గీత ను శ్రీకృష్ణుడు అర్జునుడికి ఈరోజునే ఉపదేశించారని భక్తుల నమ్మకం. ముక్కోటి ఏకాదశి రోజు ఎవరైతే ఉపవాసం ఉంటారో వారికి సకల విజయాలు కలుగుతాయని భక్తుల నమ్మకం, విశ్వాసం అని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. తదనంతరం ఆలయంలో ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించినారు.

# భక్తులతో కిటకిటలాడిన వెంకటేశ్వర స్వామి దేవాలయం








**మచిలీపట్నం డిసెంబర్ 30 లక్ష్యం న్యూస్**


ముక్కోటి ఏకాదశి మహోత్సవంలో భక్తులతో కిటకిటలాడిన బచ్చుపేట వెంకటేశ్వర స్వామి గుడికృష్ణాజిల్లా మచిలీపట్నం బచ్చుపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. స్వామివారిని పుష్పాలంకరణతో శోభాయమానంగా అలంకరించగా, దర్శనానికి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో నమస్కరించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం (వైకుంఠ ద్వారం) ద్వారా భక్తులను దర్శనానికి అనుమతించడంతో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు ఉపవాస దీక్షలతో, భజనలు, హరికథలతో ముక్కోటి ఏకాదశి మహిమను స్మరించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించగా, వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. పోలీసులు భద్రతను పటిష్టం చేయడంతో పండుగ ప్రశాంతంగా ముగిసింది. ముక్కోటి ఏకాదశి రోజున శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందన్న



నమ్మకంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారని ఆలయ అర్చకులు తెలిపారు.

# శ్రీకాకుళేశ్వర స్వామి వారిని దర్శించుకున్న సామినేని ఉదయభాను...









**ఘంటసాల శ్రీకాకుళం:-**

డిసెంబర్ 30 లక్ష్యం న్యూస్కృష్ణాజిల్లా ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని NTR జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఉదయభాను గారిని ఆలయ కార్యనిర్వాహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు తాడికొండ సాయి తేజ, కొండవీటి కృష్ణా, సూరిబాబు, సుగ్గున పవన్ కుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

# అవనిగడ్డలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఘన సత్కారం

**అవనిగడ్డ డిసెంబర్ 30 లక్ష్యం న్యూస్**

పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి,అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ గడిచిన 19 నెలల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేత్రుత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమాన్ని అభివృద్ధిని ఒకే ఘాటన మేళవించి ప్రజల మన్ననలు పొందుతూ పాలన సాగించారని అన్నారు గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోయాయి అని ప్రజలు ధైర్యంగా మాట్లాడేందుకు కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందని ఇలాంటి తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తూనే విదేశీ పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటు చేయించి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నారని మెగా డీఎస్సీ,పోలీస్ రిక్రూట్మెంట్లతో యువతకు భవిష్యత్తు పై భరోసా కల్పించారని అన్నారు రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంటే ఓర్వలేని వైయస్ జగన్ రెడ్డి కులాల కుంపట్లను రాజేసి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని ఈ ప్రయత్నాలను కార్యకర్తలు ప్రజలలోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు ఇటీవల జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటుందని సమాజాన్ని దేవాలయంగా భావించే తెలుగు తమ్ముళ్ల త్యాగాలతో ఈ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ లు కార్యకర్తల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నారని అన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 53 మంది కార్యకర్తలను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు ,బండే శ్రీనివాసరావు, నడకుదిటి జనార్దన్ రావు , బొలెం నాగమణి,లకనం నాగాంజనేయులు,రావి రత్నగిరి,కొల్లూరి ఇమ్మానియేలు, విశ్వనాథపల్లి పాపా, బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి , పైడిపాముల కృష్ణ కుమారి,మండలి రామమోహన రావు,రావి నాగేశ్వరరావు, మోర్ల ప్రసాద్, పర్చూరి దుర్గా ప్రసాద్,బండే రాఘవ, దాసినేని శ్రీనివాసరావు, ఘంటసాల రాజమోహనరావు, దిడ్ల జానకి రాంబాబు, పిల్లి మల్లికార్జున రావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్,కోప్పనాతి సత్యనారాయణ, మాదివాడ రత్నారావు, మేడికొండ విజయ్, గుంటూరు వినయ్, బొర్రా అగ్గిరాముడు తదితరులు పాల్గొన్నారు

# అన్న క్యాంటీన్ల పరిధిలో పచ్చదనం పెంపొందించండి.

**గుంటూరు డిసెంబర్ 30 (లక్ష్యం న్యూస్).**

నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్ల వద్ద ఆహ్లాదకరమైన, పరిశుభ్ర వాతావరణం అందించేందుకు అక్షయపాత్ర, జియంసి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్ల పరిసరాలు పచ్చదనంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని అక్షయపాత్ర, జిఎంసి సిబ్బంది ఆదేశించారు. ఫ్లోర్, నీటి వసతి, లైట్లు వంటి మౌలిక వసతులకు సంబంధించి సమస్యలు రాకుండా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను, జిఎంసి నుండి కేటాయించబడిన నోడల్ అధికారులు రోజు పర్యవేక్షణ చేయాలన్నారు.



# ముక్కోటి వేళ భక్తులకు అన్నప్రసాదం తాగునీరు... సేవలో గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, గంగా భగీరథ సేవా ట్రస్ట్

- భక్తుల కోసం గంగా భగీరథ సేవా నిరంతరం

- గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్, అధ్యక్షులు, చైర్మన్ పందేటి సాంబశివరావు



**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**

ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ తో పాటుగా లక్ష వాటర్ ప్యాకెట్లను సిద్ధం చేసి పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్షులు, సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు తెలిపారు. ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తజన సందడి వెల్లివిరిసింది. ఈ పవిత్ర దినాన స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తర ద్వారం దర్శనానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం వద్ద గంగా భగీరథ సంక్షేమ సంఘం, గంగా భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాలమైన భక్తజన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంఘం అధ్యక్షులు, చైర్మన్ పందేటి సాంబశివరావు నేతృత్వంలో భక్తులకు ప్రసాదాల పంపిణీతో పాటు తాగునీటి ఏర్పాట్లు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా లక్ష వాటర్ ప్యాకెట్లు సిద్ధం చేయగా, సుమారు 20 వేల మంది భక్తులకు నాలుగు రకాల ప్రసాదాలు పులిహోర, చక్కెర పొంగలి, దద్దోజనం, రవ్వ కేసరి లను అందజేశారు. చైర్మన్ పందేటి సాంబశివరావు స్వయంగా భక్తులకు ఆయన చేతుల మీదుగా ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు మాట్లాడుతూ, గత 35 సంవత్సరాలుగా నిరంతరంగా భక్తజన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముక్కోటి సందర్భంగా శంకు తీర్థానికి వచ్చిన భక్తులకు చక్కెర పొంగలి, పులిహోర, దద్దోజనం, రవ్వ కేసరి ప్రసాదాలతో పాటు తాగునీటి వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. ముక్కోటి పర్వదినానికే పరిమితం కాకుండా, మహాశివరాత్రి, మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి తిరుణాల సమయంలోనూ భక్తులకు ప్రసాదాలు, తాగునీరు అందిస్తూ సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి నెల అమావాస్య రోజున శివాలయం మెట్ల మార్గం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుతున్నామని పేర్కొన్నారు. భక్తుల సహకారం, సంఘ సభ్యుల అంకితభావంతోనే ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని పందేటి సాంబశివరావు స్పష్టం చేశారు...ముక్కోటి పర్వదినం హిందువులకు అత్యంత పవిత్రమైనదని, ఈ రోజున ఉత్తర ద్వారం దర్శనం చేయడం ద్వారా మోక్ష ప్రాప్తి కలుగుతుందనే గాఢమైన విశ్వాసం ఉందన్నారు. భక్తుల సేవే లక్ష్యంగా గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారం, స్వామివారి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని ఆయన పేర్కొన్నారు. సంఘం సభ్యులు భక్తులకు సహకరిస్తూ క్రమబద్ధంగా ప్రసాదాలు, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, సేవా ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. భక్తులు ఈ సేవా కార్యక్రమాలను హర్షాతిరేకాలతో అభినందిస్తూ, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, గండికోట అచ్చయ్య, పేరుమళ్ళ సుబ్రహ్మణ్యం, కగ్గ శ్రీనివాసరావు, గండికోట రాజారావు, ఆకురాతి నాగేంద్రం, కొదాటి శ్రీనివాసరావు, కల్వకొల్లు గోపి బాబు, దుంపల సోములు, ముద్రబోయిన సుబ్బారావు, గండికోట దుర్గారావు, రెడ్డి వీర రాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ, ముద్రబోయిన శ్రీనివాసరావు, కటారి విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ నియోజకవర్గం గుడి మెట్ల లోవైకుంఠ ఏకాదశి పర్వదినము శ్రీ ద్వారక కళ్యాణ వెంకటేశ్వరస్వామి పూజలు




**డిసెంబర్ 30 నందిగామనియోజకవర్గం లక్ష్యం న్యూస్**

కృష్ణ నది తీరమున వేంచేసి వున్న వైకుంఠ ఏకాదశి పర్వదినము శ్రీ ద్వారక కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ దర్శనం, గుడి నిర్వాహకులు పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో గుడిమెట్ల గ్రామ ప్రజలతో పాటుగా చుట్టుప్రక్కల గ్రామప్రజలు పాల్గొని తీర్ధ, ప్రసాదాలు స్వీకరించారు.

# రెస్యూమ్ బిల్డింగ్ పై వర్క్ షాప్ వన్డే వర్క్ షాప్




**ఎన్టీఆర్ జిల్లా మైలవరం లక్ష్యం ప్రతినిధి..**

స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు పి యం ఉష పథకంలో భాగంగా బ్లాక్ బక్ ఎడ్యుకేషన్ వారు రెస్యూమ్ బిల్డింగ్ అనే అంశంపై వన్డే వర్క్ షాప్ ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ శ్రీ పురంశెట్టి రంగారావు గారు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ఉద్యోగ అన్వేషణలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా రెస్యూమ్ తయారు చేసుకోవాలని దానిలో మీ పూర్తి పేరు మొబైల్ నెంబర్ ఈమెయిల్ ఐడి వంటి వాటితో పాటు మీ చిరునామా స్పష్టంగా ఉండాలన్నారు అలానే మీకున్న ఇతర నైపుణ్యాలు హార్డ్ స్కిల్స్ సాఫ్ట్ స్కిల్స్ కు ప్రాజెక్టులు ఇంటెన్షిప్లు తో పాటు ఇతర అనుభవాలు ఉన్నట్లయితే వాటిని కూడా రెస్యూమ్ లో పేర్కొన్నారు ఇంకా అవార్డులు రివార్డులు మీకు తెలిసిన భాషలు దానిలో స్పష్టం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా శ్వేతా కృషి గారు సైకాలజిస్ట్ ఫ్రీ లాన్సర్ హైదరాబాదు వారు విద్యార్థిని విద్యార్థులకు వివరంగా తెలిపారు డాక్టర్ ఫణి కుమార్ గారు డాక్టర్ వెంకటాద్రి గారు మేజర్ మన్నే స్వామి గారు డాక్టర్ రాము గారు కే శ్యాంసుందర్ గారు తదితర అధ్యాపక సిబ్బంది డాక్టర్ కరిముల్లా గారు పాల్గొన్నారు

## అత్తోట గ్రామంలో దొంగలు హల్ చల్...!

## ఇంట్లో ఎవ్వరూ లేరని తెలుసుకుని దొంగతం

**కొల్లిపర డిసెంబర్ 30 (లక్ష్యం న్యూస్)** మండలంలోని అత్తోట గ్రామంలో నిన్న భారీ చోరీ జరిగింది. గ్రామానికి చెందిన ఎర్రు సువర్ణ అనే మహిళ ఈ నెల 26 వ తేదీ తన బంధువులు ఇంటికి వెళ్లి ఈరోజు ఉదయం ఇంటికి వచ్చి చూసుకునే సరికి ఇంటి తాళం పగలకొట్టి ఉంది, అది గమనించిన సువర్ణ లోనికి వెళ్ళి చూడగా బీరువా తాళం కూడా పగలగొట్టి బీరువాలో ఉన్న 10 గ్రాముల బంగారు వస్తువులు, 140 గ్రాముల వెండి వస్తువులు, కొంత నగదు కనిపించలేదు, అది గ్రహించిన సువర్ణ ఎవరో గుర్తు తెలియని దుండగులు వచ్చి దొంగతనం చేశారు అని గమనించి కొల్లిపర పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె చేసిన పిర్యాదు మేరకు హుటాహుటిన ఎస్ఐ ఎన్ సి ప్రసాద్ తన సిబ్బందితో అత్తోట గ్రామంలోని సువర్ణ అనే ఆమె ఇంటికి వచ్చి పరిశీలించి నిందితురాలు సువర్ణ ఇచ్చిన సమాచారం మేరకు ఆమె ఇంటిని పరిశీలించి హంతకులను త్వరలో పట్టుకుంటాం అని తెలిపారు.



## ఇంటింటి చెత్త సేకరణ నూటికి నూరు శాతం జరగాలి



**గుంటూరు డిసెంబర్ 30 (లక్ష్యం న్యూస్)**
నగరంలో మైక్రో ప్యాకెట్స్ వారీగా నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ, మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ తప్పనిసరిగా చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం ఆర్టీసి కాలనీ, రెడ్ల బజార్, బాలాజీ నగర్, యాదవ బజార్ ప్రాంతాల్లో పిజిఆర్ఎస్, డివైసిల్లో అందిన ఫిర్యాదులను, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రతి రోజు చెత్త సేకరణ జరగకపోతే సంబంధిత కార్మికులు, కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లే భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రెడ్ల బజార్ నుండి డివైసికి అందిన ఫిర్యాదును క్షేత్ర స్థాయిలో పరిశీలించి, స్థానికులతో మాట్లాడి పారిశుధ్య విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నారని గుర్తించిన కార్మికులు, శానిటేషన్ కార్యదర్శిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. మెయిన్ రోడ్ల స్వీపింగ్ పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి స్వీపింగ్ మెరుగ్గా జరిగేలా, స్వీపింగ్ సమయంలోనే డివైడర్లకు ఉన్న పోస్టర్స్ ని తొలగించాలని ఆదేశించారు. ప్రజలు కూడా సహకరించి తమ ఇంటిలో వచ్చే చెత్తను తడిపొడిగా వేరు చేసి, ప్రజారోగ్య కార్మికులకే అందించాలని, సమస్యలు ఉన్నచో పిజిఆర్ఎస్, డివైసిల ద్వారా ఫిర్యాదులు చేయవచ్చున్నారు. నగరంలో అనధికార బ్యానర్లు, హోర్డింగ్స్ కి అనుమతి లేదని, ఏర్పాటు చేసిన వారు, ప్రింట్ చేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. నందివెలుగు రోడ్ నుండి సుద్దపల్లి డొంక వైపు ఉన్న రోడ్ ని విస్తరణ చేయడానికి ఆర్డీపీని సిద్దం చేయాలని ఏసిపీని ఆదేశించారు.పర్యటనలో ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, డిఈఈ హనీఫ్, ఎస్ఎస్ సాంబయ్య, అయూబ్ ఖాన్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద ప్రసాదాలు పంపిణీ

మంత్రి నారా లోకేష్ గారి సహకారంతో భక్తులకు ప్రసాదాల పంపిణీ
10 వేల మందికి పైగా ప్రసాదాలు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు
ప్రతి ఏటా స్థానిక నాయకులతో ప్రసాదాలు పంపిణీ చేయిస్తున్న మంత్రి నారా లోకేష్



**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**
ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద ఉత్తర ద్వార దర్శనానికి వచ్చిన భక్తులకు మంత్రి నారా లోకేష్ సహకారంతో టీడీపీ నాయకులు మంగళవారం ప్రసాదాలు పంపిణీ చేశారు. తెల్లవారుజామున నుంచే స్వామి దర్శనంకు వచ్చిన 10 వేల మందికి పైగా భక్తులకు ప్రసాదాలు అందజేశారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో ప్రతి ఏటా భక్తులకు ప్రసాదాలు అందజేస్తున్నారు. అదే విధంగా ఈ ఏడాది కూడా ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ కూటమి పాలనలోనే ఆలయాలు పూర్వవైభవం సంతరించుకుంటున్నాయని అన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా శ్రీలక్ష్మినరసింహాస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. లక్ష్మినరసింహస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షిచారు. ప్రసాదాలు పంపిణీ చేసిన వారిలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, రాష్ట్ర పద్మశాలి డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, గోవాడ దుర్గారావు, వంగర సదాశివరావు, నల్లగొండ పరమేశ్వరరావు, బైరుబోయిన శ్రీనివాస్ యాదవ్, గోసాల రాఘవ, దివి లక్ష్మి, నల్లగోర్ల శివరామకృష్ణ, బాపనపల్లి వాసు, గంజి లక్ష్మయ్య, ఆకురాతి లక్ష్మణ్, ఇండ్ల రజనీ, గోవాడ వెంకట లక్ష్మి, కొత్త శ్రీనివాసరావు, తెల్లమేకల నాగేశ్వరరావు, చావలి ఉల్లయ్య యాదవ్, అవ్వారు సుబ్బారావు, పిన్నబోయిన నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన చల్లపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం

### క్యూలో నిలిచి స్వామివారిని దర్శించుకున్న భక్తులు



**చల్లపల్లి డిసెంబర్ 30 లక్ష్యం న్యూస్**
ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని చల్లపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో పోటెత్తింది బుధవారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరుకుని క్యూలో నిలిచి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు తెల్లవారి జాము నుండి మధ్యాహ్నం వరకు భక్తులు చల్లపల్లి బందర్ రోడ్డులో జాతీయ రహదారిపై కిలోమీటర్ వరకు క్యూలో నిలిచి స్వామివారిని దర్శించుకోవడం విశేషం









## పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## పరిశ్రమల ఏర్పాటుకు పభుత్వ ప్రోత్సాహకాలు.. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**కానూరు: డిసెంబరు 30, లక్ష్యం న్యూస్**
పరిశ్రమల ఏర్పాటు కోసం భూ కేటాయింపులు జరిగి అనుమతులు మంజూరు చేసిన యూనిట్ల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం పెనమలూరు నియోజకవర్గంలోని కానూరు 100 అడుగుల రోడ్డులోని అన్నే వారి కళ్యాణ మండపంలో జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, అధికారులను ఒక వేదిక వద్దకు చేర్చి పారిశ్రామికవాడల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. పారిశ్రామికవేత్తలు చెప్పిన సమస్యలను ఆయన ఓపిగ్గా ఆలకించి, పరిష్కరించగలిగిన వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. జిల్లా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, పరిధిలో లేనివి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనపై



ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పారిశ్రామికవాడలలో మౌలిక వసతులు కల్పించి పలు ప్రభుత్వ రాయితీలను అందించి ప్రోత్సహిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పారిశ్రామికవేత్తలకు ఉన్న సమస్యలను రాతపూర్వకంగా తెలియజేయాలని, తద్వారా వాటిని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపిస్తామన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం ప్రతి 20 మంది వ్యాపారవేత్తలకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని, వారిచ్చే నివేదిక ఆధారంగా తరచుగా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.మల్లవల్లి, వీరప్పనేనిగూడెంలో పారిశ్రామికవాడల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని పలు పారిశ్రామికవేత్తలు ఈ సందర్భంగా కోరారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచిస్తూ, వాటి నిర్వహణ బాధ్యతలను ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సిబ్బందికి నివాస భవనాలు (క్వార్టర్స్) నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా, సమీపంలో ప్రభుత్వ భూములను పరిశీలించి చర్యలు తీసుకుంటామని






కలెక్టర్ చెప్పారు. సేల్ డీడ్ అగ్రిమెంట్ పత్రాలు ఉన్నప్పటికీ ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులను సమీపిస్తే రుణాలు మంజూరు చేయడంలేదని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు.సమావేశంలో గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, మల్లవల్లి పారిశ్రామికవాడ చైర్మన్ జి రవికుమార్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యూలైన్లో భక్తుల కష్టాలు..

- త్రాగేందుకు నీళ్లు లేక భక్తుల అవస్థలు
- సిఫారసులకే పెద్దపీట

**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**
వైకుంఠ ఏకాదశి (మంగళగిరి ముక్కోటి) ఉత్సవానికి విచ్చేసిన భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. క్యూ లైన్ లలో మంచినీరు, మజ్జిగ అందుబాటులో ఉంచామని ఆలయ అధికారులు తొలుత ప్రకటించారు. ఉత్తర ద్వార దర్శనం శంకు తీర్థం కోసం వచ్చే భక్తులు మంచి నీళ్లు లేక ఇబ్బందులు పడ్డారు. ఒంటి గంటకు ఆలయంలోకి వెళ్తే 4 గంటలకు బయటికి వచ్చా కనీసం మంచినీళ్లు లేక కళ్ళు తిరిగాయి అంటూ ఓ మహిళా భక్తురాలు ఆవేదన వ్యక్తం చేసింది. అంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

### అవును అందరూ విఐపిలే

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి 100 200లతో పాటు 500 రూపాయల టికెట్లను ఆలయ అధికారులు అందుబాటులో ఉంచారు. రూ.500 టిక్కెట్ కొనుగోలు చేసిన వారిని వంద రూపాయలు, రెండు వందల రూపాయలు క్యూ లైన్ లో పంపించటం విమర్శలకు తావిచ్చింది. కనీసం 500 రూపాయలు పెట్టి టికెట్ కొనుగోలు చేసిన వారికి మంచినీళు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నారా అంటూ పలువురు ప్రశ్నించారు.

### తెలిసినవారైతే ఓకే

యధా విధిగా ఈ సారి ముక్కోటి పర్వదినం నాడు సైతం సిఫారసులకే ఆలయ అధికారులు పెద్దపీట వేసినట్లు తెలుస్తోంది. పరిచయం ఉన్న వారిని ప్రత్యేక మార్గం ద్వారా పంపించటం సాధారణంగా జరిగిపోయింది. ఉత్సవ




నిర్వహణలో ప్రణాళిక బద్ధమైన చర్యలు లోపించటం కొట్టొచ్చినట్లు కనిపించింది.

### శంకు తీర్థం తీసుకోకుండా వెళ్లిన సామాన్య భక్తులు ఎందరో!

ముక్కోటి ఉత్సవానికి శంకు తీర్థం కోసం వచ్చిన సామాన్య భక్తులు ఎందరో నిరాశతో వెను తిరగాల్సి వచ్చింది. క్యూలైన్ ఎంతసేపటికి ముందుకు సాగకపోవడం భారీ సంఖ్యలో ఆలయం లోపల భక్తులు నిలిచి వుండటం వలన ఎక్కువసేపు నిరీక్షించలేక వెనుతిరిగి వెళ్ళవలసి వచ్చింది. గతంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితి లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఆ ఇద్దరు సోదరుల చేతుల్లోనే తాళాలు!

విఐపి దర్శన గేటు తాళాలు ఇద్దరు సోదరుల చేతుల్లో ఉండటం చర్చనియాంశంగా మారింది. వారి ఆశీస్సులు మెండుగా ఉన్న వారికే అవకాశం దక్కినట్లు అవుతుందన్న విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి.

### ప్రత్యేక స్లాట్ ప్రకటనకే పరిమితం

ప్రభుత్వ అధికారులకు, మీడియా ప్రతినిధులకు దర్శన సదుపాయం కల్పించేందుకు మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు స్లాట్ కేటాయించినట్లు తొలుత అధికారులు ప్రకటించారు. ఈ ప్రకటన కేవలం ప్రచారానికే పరిమితమైంది తప్ప అమలుకు నోచుకోలేదు. ముక్కోటికి ముందు కోఆర్డినేషన్ మీటింగ్ కేవలం మొక్కుబడిగా నిర్వహించినట్లు ప్రస్తుతం ఉత్సవ నిర్వహణ తీరును బట్టి స్పష్టంగా తెలుస్తోంది.

## పేదల పాలిట అపర సంజీవని గుంటూరు సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రి




**గుంటూరు డిసెంబర్ 30(లక్ష్యం న్యూస్ )**
పేద రోగులకు సత్వర సేవలు అందించటమే కాకుండా వారు తమ వ్యాధుల నుండి పూర్తిగా ఉపశమనం కలిగేలా సేవలు అందించటంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సర్వతా ప్రశంసలు పొందుతుంది గుంటూరు పార్లమెంట్ సభ్యులు మరియు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ చూపి ఆసుపత్రికి కావలసిన పరికరాలు మరియు సౌకర్యాలు తన దృష్టికి తీసుకువస్తే తాను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వటం మరియు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ గుంటూరు తూర్పు మరియు పశ్చిమ ఎమ్మెల్యేలు ఆస్పత్రి అభివృద్ధికి ప్రత్యేక ఆసక్తి కనపరచడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ సినీ ఫక్కీలో మారువేషంలో తనిఖీలునిర్వహించటంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతోందనిచెప్పవచ్చు గతంలో రోగుల పట్ల కొంతమంది సిబ్బంది దురుసుగా ప్రవర్తించట మే కాకుండా రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణితో రోగులు ఎంత ఇబ్బంది పడిన సందర్భాలు కొకల్లలు ప్రస్తుతం రోగికి మరియు రోగి సహాయకుడికి నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయటము రోగుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించడమే కాక ఆసుపత్రి సూపరింటెండెంట్ రమణ ఎస్ఎస్సి మరియు ఇతర డాక్టర్ల అంకితభావము సిబ్బందిలో మార్పు వెరసి రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రి తో పోలిస్తే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అగ్రగామిగా మిగిలిందని చెప్పవచ్చు ఆసుపత్రికి వచ్చే వాహనాలకు నిర్దిష్ట పార్కింగ్ లేకపోవడం ఏ వార్డు ఎటువంటి ఉందో తెలియపరిచే బోర్డులు సరిగా లేకపోవడం నర్సింగ్ సిబ్బందికి సరిగా డ్యూటీలువేయకపోవడం నర్సింగ్ సిబ్బంది రోస్టర్లు సరిగా మెయింటైన్ చేయకపోవడం వంటి లోపాలు ఉన్నప్పటికీ మొత్తానికి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి పేద రోగులు పాలిట అపర సంజీవని గా అవతరించిందని చెప్పవచ్చు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

బుధవారం 31-12-2025

# కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా విశాఖలో జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి - వై నేతాజీ, సిఐటియు రాష్ట్ర నాయకులు

## గుండి మెడలో సిఐటియు మహాసభల మైక్ ప్రచారం ప్రారంభం



**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**
కార్పొరేట్ కంపెనీ విధానాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని, సిఐటియు రాష్ట్ర నాయకులు వై నేతాజీ పిలుపునిచ్చారు. మంగళవారం ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో మహాసభల మైకు ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సిఐటియు తాడేపల్లి మండల కన్వీనర్ పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికుల నడ్డి విరిచే నాలుగు లేబర్ కోడ్లను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన విమర్శించారు. ఒకవైపున దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతూ, కార్మిక చట్టాలను కాలరాస్తూ లేబర్ కోడ్ లు తీసుకురావడం ప్రభుత్వ పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పూనుకుందని ఆయన ఎద్దేవా చేశారు. కార్మికులపై పని గంటల భారాన్ని పెంచుతూనే ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ , బడా కంపెనీలకు అనుకూలంగా చట్టాలు చేస్తున్న మోడీ విధానాలను దేశవ్యాప్తంగా కార్మికులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. విశాఖలో జరగబోయే సిఐటియు మహాసభలలో కార్మికుల హక్కులు కాపాడాలని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక లోకం ఐక్యం కానుందని అన్నారు. సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మోడీ అధికారం చేపట్టాక కార్మిక చట్టాలను మార్చడమే కాకుండా దేశ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నల్ల చట్టాలను తీసుకువచ్చారని అన్నారు. కార్పొరేట్ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలన్నారు. పేదల పొట్ట కొట్టే విధంగా ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారిచే విధంగా చట్టాలు మార్చడం దుర్మార్గమని ఆయన ఎద్దేవా చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పేదలకు పనులు కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని , కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు మహా సభలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. అనంతరం మహాసభల మైకు ప్రచారం మండలంలోని గుండిమెడ, మెల్లంపూడి, చిర్రావూరు, కుంచనపల్లి కొలను కొండ, వడ్డేశ్వరం తదితర గ్రామాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డోకిపర్తి రాజేంద్ర బాబు, సిఐటియు మండల నాయకులు కంచర్ల సాంబశివరావు, గుడివాడ సామ్యవాదం, కెవిపిఎస్ మండల నాయకులు నాగ పోగు విజయరాజు, తాడేపల్లి మండల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మేకల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయం.

## ఎల్.ఓ.సిలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**ఎన్టీఆర్ జిల్లా, మైలవరం లక్ష్యం ప్రతినిధి.30.12.2025.**
ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారు గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని 5గురు లబ్ధిదారులకు రూ.రూ.11.40 లక్షల విలువైన ఎల్.ఓ.సిలు తాజాగా మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు తెలిపారు.మైలవరంకు చెందిన షేక్ మహమ్మద్ కు రూ.2 లక్షలు, జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన కాంద్రు కోటేశ్వరరావుకు రూ 2.99లక్షలు, మైలవరంకు చెందిన సైదం ఆగ్నేసమ్మకు రూ.1.40 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామానికి చెందిన మొగులూరు సుబ్బారావుకు రూ.2లక్షలు, జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామానికి చెందిన కొండేటి రామకృష్ణకు రూ.3 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరయ్యాయి.వీటిని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు ఆకాంక్షించారు. సీఎంఆర్ఎఫ్ నుంచి వెంటనే సాయం మంజూరు చేస్తున్న సీఎం చంద్రబాబు గారికి లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# సానుకూల దృక్పథం అవశ్యం - శక్తి టీం





**చీరాల డిసెంబర్ 30 లక్ష్యం న్యూస్**
విద్యార్థులలో మరి ముఖ్యంగా క్రీడాకారులలో సానుకూల దృక్పథం లేదా పాజిటివ్ యాటిట్యూడ్ ఉంటే విజయాలు మీ సొంతం అవుతాయని శక్తి టీం సభ్యులువిశదపరిచారు.మంగళవారం చీరాల పట్టణ పరిధిలోనిఎమ్మెస్సార్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు.స్థానిక లక్ష్మీపురంలోని స్పోర్ట్స్ అకాడమీ లో విద్యార్థులకు యువతకు శక్తి యాప్ యొక్క ఉపయోగాలు మరియు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఇంకా పోక్సో చట్టం, రహదారి భద్రత, ఆరోగ్య సంరక్షణ, మంచి అలవాట్లు, సానుకూల ఆలోచన, సాధారణ జ్ఞానం, కష్టపడి పని చేయడం ద్వారా విజయాన్ని సాధించే మార్గాలు వంటి అంశాలపై కూడా పలు సూచనలను ఇచ్చారు. కార్యక్రమంలో యువతకు భద్రత, చైతన్యం, నైతిక విలువలు, ఆరోగ్యకర జీవన విధానం పట్ల ఆశా దృక్పథం తదితర అంశాలపై వివరణ ఇచ్చారు.కార్యక్రమంలో శక్తి టీం ఇంచార్జ్ ఎస్సై హరిబాబు మరియు కానిస్టేబుల్ కె. సుబ్బారావులు పాల్గొన్నారు.

# ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ ని 9 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలు సద్వినియోగం చేసుకోండి: డాక్టర్ సుధా

## డిసెంబర్ 31 సాయంత్రం లోపు నమోదు చేసుకొండి: రామకృష్ణ, వివేకానంద రెడ్డి,



**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**
రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ శక్తి అనే పేరుతో 9 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్ ను పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతోందని రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు శెట్టి రామకృష్ణ,ఫాస్ట్ ప్రెసిడెంట్ మున్నంగి వివేకానంద రెడ్డి అన్నారు.మంగళవారం తాడేపల్లి కె.వి.ఆర్.జడ్.హై స్కూల్, సీతానగరం,రామకృష్ణ మిషన్ హై స్కూల్, మహానాడు నేతాజీ స్కూల్,చిర్రావూరు ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు (విద్యార్థులకు) డాక్టర్ సుధా,డాక్టర్ స్వాతి చందన,డాక్టర్కూచిపూడి మనోజ్ఞ,అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ శక్తి పేరుతో అందిస్తున్న ఈ ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ను తల్లిదండ్రుల అనుమతితో 9 నుంచి 15 సంవత్సరాలలోపు ప్రతి బాలిక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అన్నారు. రోటరీ ప్రతినిధులు మాట్లాడుతూ ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ ను పేరు నమోదుచేయించుకునేందుకు డిసెంబర్ 31వ తేదీలోపు సంప్రదించాలని కోరారు. వివరాలకు కోసం ఈ క్రింది నంబర్స్ ని 9948074365, 9703934444, 9032331199, 8466812222, సంప్రదించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి ప్రతి నిధులు పలగాని శ్రీకాంత్,జొన్న రాజేష్,కాట్రగడ్డ శివన్నారాయణ,రమేష్,శెట్టి కేశవరావు, సూర్యనారాయణ, స్కూలు ఉపాధ్యాయులు ప్రసాద్, వీరాంజనేయులు, సుజాత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అత్యాధునిక వైద్యం - ప్రభుత్వ లక్ష్యం...వీర పాండ్యన్







**బాపట్ల బ్యూరో చీరాల డిసెంబర్ 30 లక్ష్యం న్యూస్**
బాపట్ల జిల్లా ప్రజలకు మెరుగైన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తో కలసి పర్యటించిన కమిషనర్ వీరపాండ్యన్ముందుగా వెదుళ్ళపల్లి పిహెచ్సిని, పిదప చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. చీరాల ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో రూ.2.5 కోట్లతో ఇండియన్ పబ్లిక్ హెల్త్ ప్రమాణాలతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ ను పరిశీలించారు. వైద్యశాల ప్రాంగణమంతా కలియతిరిగారు. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ ను పరిశీలించి వివరాలు తెలిపారు. రూ.25 కోట్లతో నాలుగు అంతస్తులు ఉండేలా చేపట్టిన భవనం నిర్మాణం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ 50 పడకలతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఎంతో మంచి సేవలు అందుతాయన్నారు. జిల్లాలో చేపట్టిన భవనం నిర్మాణ పనులను కలెక్టర్ వివరించారు. ఏపీఎంఐ డి సి ద్వారా జరుగుతున్న పనులపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని కమిషనర్ కు కలెక్టర్ చెప్పారు. ఏడాదిలోగా పూర్తికానుందని వివరించారు. ప్రస్తుతం చీరాల ప్రాంతీయ వైద్యశాలకు రోగులు అధికంగా వస్తున్నారన్నారు. ప్రతిరోజు 200 మంది నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్నందున ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ అవసరం అవుతుందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ మంజూరు చేసిందని వివరించారు.ముందుగా మార్గమధ్యంలో వెదుళ్ళపల్లి వైద్య ఆరోగ్య శాఖలను పరిశీలించారు. దాదాపు రెండు గంటలకు పైగానే ఆ పి హెచ్ సి లోనే తనిఖీలు నిర్వహించారు. ఓ.పి. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్, యాప్ పని తీరు అడిగి తెలుసుకున్నారు. తదుపరి డాక్టర్ వద్ద రోగులు పొందుతున్న వైద్యం, రక్త నమూనాలు, ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణను పరిశీలించారు. అక్కడికి వచ్చే రోగులకు ఏ.ఎన్.ఎం.లు అందిస్తున్న సేవలు, ఔషధాల పంపిణీ, వైద్య పరీక్షలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. "డి చంద్రమోహన్" అనే వ్యక్తి వైద్య పరీక్షలకు రాగా అతని పేరు రిజిస్ట్రేషన్ ప్రారంభం నుంచి వైద్యం ముగిసే వరకు ఆయన పక్కనే ఉండి వైద్యం ఎలా అందుతుందని నిశితంగా పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖలో అమలయ్యే వివిధ యాప్ ల పనితీరుపై ఆరా తీశారు. రోగులకు అవసరమైన ఔషధాలను వైద్య అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలలో 214 రకాల ఔషధాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వాటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. రోగులకు ఔషధాల పంపిణీ, నిల్వలను ఆయన పరిశీలించారు. కుష్టి రోగులకు పంపిణీ చేస్తున్న ఔషధాల దస్త్రాన్ని పరిశీలించారు. ఔషధాల గడువు తేదీలు, నిల్వలపై ఆరా తీశారు. పి హెచ్ సి వైద్య సిబ్బంది ఆన్ లైన్ లో వేస్తున్న ఎఫ్ ఆర్ ఎస్ హాజరును పరిశీలించారు. ఒక్కొక్కరిని పిలిచి వారి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి లోని వివిధ విభాగాలకు చెందిన అన్ని దస్త్రాలను పరిశీలించారు. అనంతరం ఎం.ఏడుకొండలు రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, కె.ఏడుకొండల రెడ్డిలతో మాట్లాడారు. వైద్యం ఎలా అందుతుంది..., వైద్య అధికారులు సక్రమంగా చూస్తున్నారా, సక్రమంగా జవాబు చెబుతున్నారా,.. మందులు సక్రమంగా ఇస్తున్నారా,.. ఎవరైనా లంచాలు అడుగుతున్నారా... అంటూ రోగులను ప్రశ్నించి అభిప్రాయాలను సేకరించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించేలా వైద్య అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. వారి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, వైద్య

# మద్యం దుకాణం పై చర్యలు తీసుకోండి

**చీరాల డిసెంబరు 30 లక్ష్యం న్యూస్**
సమయపాలన పాటించకుండా మద్యం విక్రయాలు చేస్తూ ఒకరి మృతికి కారణమైన సదరు దుకాణంపై తగిన చర్యలు తీసుకోవాలంటూ ఆరోపిస్తూ వై ఎస్ ఆర్ సి పి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డిఓకే వినతి పత్రాన్ని అందించారు. వివరాల్లోకి వెళితే తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో,విఠల్ నగర్ కు చెందిన పాలేటి భూపతి రావు తెల్లవారుజామున వైన్స్ లో మద్యం సేవిస్తూ మరణించినారనీ, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారం, సమయ పాలన పాటించకుండా, మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న వైన్స్ పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా చీరాల పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాతం మేరి బాబు ఆధ్వర్యంలో ఆర్డిఓకి వినతి పత్రం అందించి సమస్యను వివరించారు.కార్యక్రమంలో , బాపట్ల ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసుమల్ల వాసు, బాపట్ల బీసీ సెల్ అధ్యక్షులు గవిని శ్రీనివాస్ రావు, బాపట్ల యువజన విభాగ ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, బాపట్ల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు మరియు కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ, సల్లూరి నవీన్, కంచర్ల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రకృతి వ్యవసాయంపై రైతులలో అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీ డీకే బాలాజీ

కృష్ణా:మచిలీపట్నం, ( 30 -12 -25 మంగళవారం )









## అన్ని శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి విజయవంతం

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటలు అన్ని వసతులు కల్పించిన అధికారులు
సామాన్య భక్తులను సైతం విఐపి క్యూ లైన్ లో పంపించిన అధికారుల



**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**
మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల రద్దీ అత్యధికంగా నెలకొంది. నిన్న రాత్రి నుంచే వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ఆలయ అధికారులు, ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేశారు...భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా , క్యూలైన్ల నిర్వహణ, దర్శన క్రమబద్ధీకరణలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు....భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ అధికారులు మానవీయ నిర్ణయం తీసుకున్నారు. దీర్ఘకాలం పాటు క్యూ లైన్లలో వేచిచూస్తున్న సామాన్య భక్తుల ఇబ్బందులను గమనించిన అధికారులు, విఐపి క్యూ లైన్ ద్వారా కూడా దర్శనానికి అనుమతించారు. ఈ చర్యతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు సహా పలువురు భక్తులు సులభంగా స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారుల నిర్ణయంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. విఐపి దర్శనాల సందర్భంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ, సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా సమతుల్యత పాటించారు. రాత్రింబవళ్లు నిద్రాహారాలు మానుకుని విధులు నిర్వర్తించిన సిబ్బంది అంకితభావం ప్రశంసనీయమని భక్తులు పేర్కొన్నారు...భారీ రద్దీ మధ్య చిన్నపాటి ఆటంకాలు ఎదురైనప్పటికీ, వాటిని సత్వరమే పరిష్కరిస్తూ అధికారులు సమర్థవంతంగా ముందుకు నడిపారు. వారి కృషికి ప్రతిఫలంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, నష్టం కలగకుండా, భక్తులకు ప్రశాంతంగా నరసింహుని దర్శనం కల్పించడంతో విజయవంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా, ఆలయ, స్వచ్ఛంద సంస్థల ,పోలీసు సిబ్బంది సేవలను గుర్తించి స్థానిక ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు....భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తాగునీరు, పాలు అందించడంతో దర్శనానికి వచ్చిన తమకు ఎంతో ఉపశమనం కలిగిందని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్ధుల ప్రసాదాలు పంపిణీ..



**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**
మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామివారి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ను పురస్కరించుకొని దేవస్థానం సెంటర్లోని రథశాల వద్ద స్థానిక సీకే హైస్కూల్లో 1982- 83 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల పంపిణీ జరిగింది. రవ్వ కేసరి, కట్టె పొంగలి ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడారు. 1982- 83 సంవత్సరానికి చెందిన 104 మంది పదో తరగతి పూర్వ విద్యార్థులతో ఓ బృందంగా ఏర్పాటయామన్నారు. బృందం ఏర్పడి ఏడు సంవత్సరాలలో తోటి పూర్వ విద్యార్థులకు సహాయ, సహకారాలు అందించుకుంటూ వస్తున్నామన్నారు. సమాజంలో కూడా సేవా కార్యక్రమాలు చేయాలని ఉద్దేశంతో తొలిసారిగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశామని, రెండవ కార్యక్రమంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని బృందం తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు, ప్రస్తుత వివిధ రంగాల ప్రముఖులు జగన్నాథం పార్థసారథి, ప్రగడ రాజశేఖర్, కస్తాల చంద్రశేఖర్, గోవాడ దుర్గారావు, సింహాద్రి వీరాంజనేయులు, యేమినేని సాంబశివరావు, కమతం శ్రీనివాసరావు, ఎంబీ శ్రీనివాసరావు, షేక్ బురాన్, జంజనం శ్రీనివాసరావు, యేజ్జు శ్రీనివాసరావు, జే శ్రీనివాసరావు, వరప్రసాద్, గోకవరపు సత్యనారాయణ, వుద్దంటి శ్రీరాములు, జొన్నాదుల శ్రీధర్, తదితరులు పాల్గొని ప్రసాదాలు పంపిణీ చేశారు.

## 2025లో సూపర్ సిక్స్... సూపర్ హిట్



టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
ఎన్నికల హామీల మేరకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు. తల్లికి వందనం రూ. 10,090 కోట్ల చెల్లించి 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం అందించారన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ 46లక్షల మంది రైతులకు రూ.6310కోట్ల రైతుల ఖాతాలో జమచేశారన్నారు. దీపం- 2 కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ .2684కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేసినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తూ అందరి మన్ననలను కూటమి ప్రభుత్వం అందుకున్నట్లు తెలిపారు.

## ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
నూతన సంవత్సర వేడుకలు సందర్భముగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా డిసెంబర్ 31 తేదీన రాత్రి 10 గంటల తర్వాత మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ బైకులకు సైలెన్సర్లు తీసి బిగ్గరగా శబ్దాలు అల్లర్లు చేయరాదని పట్టణ సిఐ తురకా వెంకట రమణ తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మధ్యము సేవించిన వారిపై, మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేసి, వాహనాలు సీజ్ చేసి జనవరి ఒకటవ తేదీన కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు. రోడ్ల పైన కేకులు కట్ చేయడం టపాసులు పేల్చడం చేయరాదు. తల్లిదండ్రులు తమ పిల్లలను రోడ్లమీదకు రానివ్వకుండా నూతన సంవత్సర వేడుకలు ఇంట్లోనే జరుపుకోవాలని సూచించారు. కావున మాచర్ల పట్టణ ప్రజలు ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు.

## నియమ నిబంధనలకు లోబడి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి...

### జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు.

### కృష్ణా జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.



**మచిలీపట్నం డిసెంబర్ 30 లక్ష్యం**
వీడియోస్కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల సమక్షంలో నూతన సంవత్సరానికి ప్రశాంత వాతావరణంలో స్వాగతం పలుకుదాం అని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2026 వ సంవత్సరంలో ప్రజలందరూ క్షేమంగా, సురక్షితంగా, సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆకాంక్షించారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో నూతన విజయాలు, సంతోషాలు నింపాలని కోరారు.నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజలకు కొన్ని సూచనలు చేశారు వీటిని పాటించాలని కోరారు.2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా, నిబంధనలకు లోబడే వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు సూచించారు. నూతన సంవత్సర వేడుకలలో పాల్గొనేవారు పోలీసు వారి యొక్క నియమ నిబంధనలు పాటిస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో కేకులు కట్ చేయడం, అశ్లీల నృత్యాలు చేయడం, బహిరంగంగా పార్టీలు నిర్వహించడం, అనుచితమైన లేదా చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడటం, పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లు/డీజేలు వాడరాదు. హాస్పిటల్స్, వృద్ధాశ్రయాలు వంటి సున్నితమైన ప్రాంతాల్లో అధిక శబ్దంతో ప్రజా శాంతి భంగం చేయకుండా ఉండాలి. అంతేకాకుండా వేడుకల పేరుతో మందు గుండు సామాగ్రిని కాల్చడం ప్రదర్శించడం చేస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసి ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి కార్యకలాపాలు చేస్తే ఉపేక్షించమన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారిపై, వారికి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రుల పైన, వాహనా యజమానుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సరం సంబరాల సందర్భంలో డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు చేపట్టబడతాయని, అధిక మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామన్నారు. డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం నుండి జిల్లా మొత్తంలో పోలీసు పికెట్స్, గస్తీ బృందాలను ఏర్పాటు చేశారు.అన్ని ముఖ్య కూడళ్లలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలు లేదా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.ప్రజల సహకారంనూతన సంవత్సర వేడుకలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, వేడుకల పేరుతో నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రజలందరూ స్థానిక పోలీసులకు సహకరించి, నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఉత్తర ద్వార దర్శనమిచ్చిన

### భూదేవి శ్రీదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి







**లక్ష్యం న్యూస్. డిసెంబర్ 30 (కారంపూడి)**
ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారు ఈరోజు భక్తులకి ఉత్తర ద్వారా దర్శనమిచ్చారు.. ఈ సందర్భంగా పట్టణ మరియు మండల పరిధిలోని భక్తులు వందలాదిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం మహిళలచే భజనా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి కొముండూరి సత్యనారాయణ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు తీర్థ ప్రసాదాలు అందజేశారు..

## డ్రగ్స్ బారినుండి విద్యార్థులను కాపాడటమే లక్ష్యంగా “సంకల్పం (Sankalpam)” కార్యక్రమం నిర్వహిస్తున్నాం.- గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపీఎస్







**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**
తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఎల్ యూనివర్సిటీ కాన్ఫరెన్స్ హాల్లో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు **“సంకల్పం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం”** అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ ఉచ్చులో యువత ఎలా చిక్కుకుంటున్నారో, వాటి వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, న్యాయపరమైన నష్టాలపై విస్తృతంగా వివరించారు. ఈ సందర్భంగా గౌరవ ఎస్పీ గారు మాట్లాడుతూ...కేఎల్ యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో విద్యార్థులతో మమేకమవడం సంతోషకరమన్నారు. ఇక్కడ చదవడం అదృష్టమని, ప్రతి ఒక్కరికీ ఈ అవకాశం దక్కదని, ఇక్కడి విద్య జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తి కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం డ్రగ్స్ సమస్య యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ఇది రాష్ట్రానికే కాక దేశవ్యాప్తంగా ఎదురవుతున్న పెద్ద సవాలుగా మారిందన్నారు. ముఖ్యంగా కాలేజీ వయస్సులోనే చాలా మంది డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో డ్రగ్స్ వినియోగం మెట్రో నగరాలకే పరిమితమై ఉండేదని, కానీ ఇప్పుడు గ్రామాలు, పాఠశాలల వరకు విస్తరించడం అత్యంత ప్రమాదకర పరిణామమన్నారు.అందుకే వివిధ స్కూళ్లు, కాలేజీలు, విద్యాసంస్థల్లో సంకల్పం కార్యక్రమం ద్వారా విద్యార్థులకు డ్రగ్స్ గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే అవి శారీరకంగా, మానసికంగా వ్యక్తిని పూర్తిగా బలహీనపరుస్తాయని, చివరకు నేరాల వైపు నడిపిస్తాయని హెచ్చరించారు. డ్రగ్స్ కలిగి ఉండటం, వినియోగించడం, అమ్మడం, సరఫరా చేయడం అన్నీ NDPS చట్టం కింద తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తారని తెలిపారు. డ్రగ్స్ కేసుల్లో బెయిల్ లభించకపోవడం, 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉండటం, క్రిమినల్ హిస్టరీ ఏర్పడటం వల్ల భవిష్యత్తులో ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలు అన్నీ దెబ్బతింటాయని స్పష్టం చేశారు. చిన్న అలవాటు అనుకుని మొదలుపెట్టిన డ్రగ్స్ చివరకు జీవితాన్ని నాశనం చేస్తాయని, ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉన్నందున ఇటువంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. గుంటూరు జిల్లాలో గడిచిన మూడు నెలల్లో సుమారు 200 మందిని డ్రగ్స్ కేసుల్లో అరెస్ట్ చేయడం జరిగిందని, సరఫరాదారులతో పాటు వినియోగదారులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.డ్రగ్స్‌కు అలవాటు పడిన విద్యార్థులను భవిష్యత్తు దృష్ట్యా ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించి, తల్లిదండ్రుల సమక్షంలో అవగాహన కల్పించి పునరావాసం కల్పిస్తున్నామని తెలిపారు. అయితే సమస్య తీవ్రత దృష్ట్యా అవసరమైతే వినియోగదారులపై కూడా కేసులు నమోదు చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ సమాచారాన్ని తెలియజేసేందుకు కళాశాలలో డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేస్తున్నామని, అందులో ఇచ్చే సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచి పోలీస్ శాఖ మాత్రమే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. డ్రగ్స్ బారిన పడినవారిని అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించి సాధారణ జీవనంలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు.
“Be Smart, Don’t Start” అనే నినాదంతో విద్యార్థులను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కేఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. పార్థసారథి వర్మ గారు మాట్లాడుతూ, ఈ వయస్సులో వచ్చే తప్పుడు ఆకర్షణలు జీవితాన్ని నాశనం చేస్తాయని, తల్లిదండ్రులు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. “సంకల్పం” వంటి కార్యక్రమాన్ని ప్రారంభించిన గుంటూరు జిల్లా ఎస్పీ గారిని హృదయపూర్వకంగా అభినందించారు. జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) శ్రీ ఏ. హనుమంతు గారు డ్రగ్స్ వల్ల మనిషిలో వచ్చే మార్పులు, సమాజంపై దుష్ప్రభావాలను చూపే వీడియోల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలోకేఎల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్బారావు గారు, జిల్లా అదనపు ఎస్పీలు శ్రీ జివి రమణమూర్తి గారు (అడ్మిన్), శ్రీ ఏటీవీ రవికుమార్ గారు (L&O), శ్రీ హనుమంతు గారు (ఏఆర్),ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు గారు, ఎస్బీ సీఐలు శ్రీ అలహరి శ్రీనివాస్ గారు, శ్రీ రాంబాబు గారు, ఐటి కోర్ సీఐ నిస్సార్ బాషా గారు, తాడేపల్లి సీఐ శ్రీ వీరేంద్రబాబు గారు, ఎస్సై కాజావలి గారు, ఇతర పోలీస్ అధికారులు, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కమిటీ నియామకం

- బిజెపి జిల్లా కార్యాలయం నందు భారతీయ జనతాపార్టీ గుంటూరు జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కమిటీని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు సమక్షంలో నియామకం చేశారు
- ఈకార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక అని, ప్రతి గ్రామస్థాయి నుంచి కిసాన్ మోర్చాను బలోపేతం చేయాలని కోరారు..బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కమిటీ నియామకం



**గుంటూరు: డిసెంబర్ 30(లక్ష్యంన్యూస్)**
కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు జిల్లా ఉపాధ్యక్షులుగా ఆరె కోటి చంద్రశేఖర్ రెడ్డి తోట శంకర్రావు మంచికలపూడి గంగాధరరావు వేజెండ్ల రోశయ్య జిల్లా ప్రధాన కార్యదర్శులుగా కాండ్రు భాను కిషోర్ మరియు తన్నీరు శివరామకృష్ణ కార్యదర్శులుగా జూటూరి మురళిశెట్టి శ్రీరామయ్య వెలువలు సుబ్బారావు బిల్లల సుధాకర్ మరియు తదితర కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగింది

# జీవితమే ఒక చరిత్ర...15 ఏళ్లు సీఎంగా చంద్రబాబు రికార్డ్ పుస్తకావిష్కరణ





**డిసెంబర్ 30 విజయవాడ లక్ష్యం న్యూస్**

పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టిఓల్డ్ సిటీను న్యూ సిటీగా మార్చేందుకు కృషి ఏపికి 15 ఏళ్లు సీఎంగా చంద్రబాబు రికార్డ్ పుస్తకావిష్కరణ లో ఎంపీకేశినేని శివనాథ్ వెల్లడివిజయవాడ : సీఎం చంద్రబాబు ముందుచూపు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడపిస్తుంది. భావితరాల భవిష్యత్తును దృష్టిలో పరిపాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో మంది ఆదర్శంగా నిలుస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. శ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాయన శేఖర్ బాబు రచించిన ఆంధ్రప్రదేశ్ 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించిన నారా చంద్రబాబు నాయుడు పుస్తకావిష్కరణ కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గం చిట్టి నగర్ సెంటర్ వద్ద గల నగరాలు సీతారామస్వామి , శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కళ్యాణమండపంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, జనసేన విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు లతో కలిసి ఆంధ్రప్రదేశ్ 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించిన నారా చంద్రబాబు నాయుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. విజనరీ లీడర్ సీఎంచంద్రబాబు పై పుస్తకం రచించిన రచయిత భాయన శేఖర్ బాబుకి అభినందనలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పై పుస్తకం రచించిన భాయన శేఖర్ బాబు ను అభినందించారు. దేశంలో ఆదర్శవంతులుగా వున్న నాయకుల్లో సీఎం చంద్రబాబు నాయుడు ఒకరని తెలిపారు. కృష్ణా–గోదావరి నదుల అనుసంధానం చేసి ఎంతోమంది ఆదర్శంగా, మార్గదర్శిగా నిలిచారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పనికి ఆహార పథకం, డ్వాక్రా సంఘాలు వంటి వాటిని ఎన్నో పథకాలను ఆదర్శంగా తీసుకుని అమలు చేయటం సీఎ చంద్రబాబు నాయుడు విజన్ కి నిదర్శనమన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. విజయవాడ ఓల్డ్ సిటీని న్యూ సిటీగా అభివృద్ధి చేసేందుకు పూర్తి మద్దతు ఇచ్చారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ ఎన్.వి.రావు, నగరాలు సీతారామస్వామి , శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం ప్రధాన కార్యదర్శి మరుపిళ్ల హనుమంతురావు, ట్రేజరర్ పిళ్లా శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు కోగంటి రామారావు, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు ఎమ్.చైతన్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, క్లస్టర్ ఇన్చార్జ్లు ధనేకుల సుబ్బారావు, డి.ప్రభుదాసు, కో–క్లస్టర్ కొప్పుల గంగాధర రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, శివశర్మ, కుంచం దుర్గరావు, నందే విజయలక్ష్మీ, బేవర జోగేష్, డివిజన్ కార్యదర్శులు ఈశ్వరరావు, ధనాల శ్రీను, కె.సాంబశివయ్య, దుర్గగుడి ఆలయ బోర్డ్ మెంబర్ సుఖాసి సరిత, , టిడిపి సీనియర్ మహిళ నాయకురాలు బంకా నాగమణి, గొల్లపూడి ఎ.ఎమ్.సి డైరెక్టర్ మైలపల్లి రాజు, టిడిపి నాయకులు పట్నాల హరిబాబు, మైనార్టీనాయకులు ఖాజా, బిసి సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తమ్మిన శేఖర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాలవాయి దాసు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్పీ రేట్లకే ఎరువులు విక్రయించాలి



ఎరువుల నిల్వలను తనిఖీ చేస్తున్న అధికారులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మాచర్ల పట్టణంలో పలు ఎరువుల దుకాణాలను, ఎరువుల గోడౌన్లను, నిల్వ కేంద్రాలను పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ఏడిఏ శ్రీ పి.మురళీ కృష్ణ , కమిషనర్ కార్యాలయం ఏఓ శ్రీ కె.వెంకట రావు, మాచర్ల ఏడిఏ వి.జగదీశ్వర రెడ్డి, మాచర్ల ఏఓ డి. పాప కుమారి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లులు, లైసెన్సులు ఇతర అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ తనిఖీల లో ఎరువుల భౌతిక నిల్వలులో వ్యత్యాసం వలన 57.23 లక్షల విలువ గల160 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసారు. డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎంఆర్పీ ధరలకే ఎరువుల అమ్మకాలు జరపాలని, ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు అక్రమ రవాణా చేయరాదని, అక్రమంగా యూరియా నిల్వ చేయరాదని హెచ్చరించారు. ఎరువుల వ్యాపారులు యూరియా ను ఎంఆర్పీ కి మించి అమ్మకాలు జరిపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. ఈ తనిఖీల లో వ్యవసాయ విస్తరణ అధికారి యం. మార్కండేయులు, ఎంపీఈఓ జి.ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

# "ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి 60 సంక్షేమ పథకాలు"....




**గుంటూరు, డిసెంబర్ 30(లక్ష్యం న్యూస్)**

గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌ " జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు గారి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశం లో...గౌ " మహమ్మద్ నజీర్ గారు ఎమ్మెల్యే తూర్పు(ని) -- చైర్మన్ -- వడ్డెర కార్పొరేషన్ ఏపీమల్లె ఈశ్వరరావు వడ్డెర మీడియాతో మాట్లాడుతూ...పద్దెనిమిది నెలలగా కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడుతూ.."ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి 60 సంక్షేమ పథకాలు"....అందించిన చరిత్ర గల నాయకుడు.... ... విజినరీ లీడర్..గౌ " ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారు గౌ"రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు.... యువఅధినేత గౌ" నారా లోకేష్ గారు గౌ " ఉపముఖ్యమంత్రి వర్యులు గౌ " కొణిదెల పవన్ కళ్యాణ్ గారు....కూటమి ప్రభుత్వశీ ఘనతే అన్నారు....సూపర్ 6" కాదు సూపర్ 60 సంక్షేమ పథకాలు అని హర్షం వ్యక్తం చేశారు..ఎన్టీఆర్ భరోసా...పేదలకు ఇళ్లు ...ఉచిత బస్ ...తల్లికి వందనం ..ఉచిత గ్యాస్ సిలిండర్లు... రైతులకు ఆర్థిక సాయం...20 లక్షల ఉద్యోగాలు...అన్న క్యాంటీన్లు...బీసీ కులాలకు కులవృత్తుల్లో రిజర్వేషన్... ఇలా అనేక సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీక సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్న గౌ" ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారు మరియు కూటమి ప్రభుత్వంనికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు... అనంతరం...అంబటి వ్యాఖ్యలను ఖండిస్తూ....గుంటూరు పట్టణ ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్న అంబటి....గౌ" గుంటూరు పార్లమెంట్ సభ్యులు & కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారుగుంటూరు పట్టణ ప్రజల ఎన్నో దశాబ్దల కల శంకులాస్ బ్రిడ్జి..ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు మరియు శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణాలు నిర్మిస్తూ నిరంతరము ప్రజల కొరకు శ్రమిస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారిపై తప్పుడు మాటలు మాట్లాడుతున్న అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందని. హెచ్చరించారు గత ఐదేళ్లు నాయకులుగా ఉన్న మీరు ప్రజల అభివృద్ధి కొరకు ఎన్నడూ పనిచేయలేదని ఇలాంటి మీరు గుంటూరు పట్టణ ప్రజల సంక్షేమం కొరకు శ్రమిస్తున్న మా ఎంపీ గారిని ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన్ను విమర్శించే అర్హత ఎంత మాత్రం మీకు మీ పార్టీకి లేదని ఇదే దోరణతో మీరు ఉంటే గుంటూరు పట్టణ ప్రజలు రోడ్ల మీద కూడా మిమ్మల్ని తిరగనివ్వరని హెచ్చరించారు....ప్రజా సంక్షేమ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మీడియాతో మాట్లాడారు...ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు...

# భావితరాల కోసం "పల్నాడు చరిత్ర కాంగ్రెస్"

## : మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్



డొక్కా మాణిక్యవరప్రసాద్ సన్మానిస్తున్న దృశ్యం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

పల్నాటి గత కీర్తిని నేటి తరాలకు తెలియజెప్పేందుకు "పల్నాడు చరిత్ర కాంగ్రెస్" పేరిట సభలు నిర్వహించి, గ్రంథాలు ప్రచురించనున్నట్లు మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డు రామాలయ సామాజిక మందిరంలో జరిగిన సాహిత్య, సాంస్కృతిక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సభకు రిటైర్డు డిప్యూటి డిఈవో గాదె రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతమంటే కక్షలు, కార్పాణ్యాలు, ఫ్యాక్షనిజంతో కూడిన రాజకీయాలనే అపోహ ఇప్పటి తరంలో ఉందన్నారు. పల్నాటి చారిత్రక ఔనత్యాన్ని భావితరాలకు చాటాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని అన్నారు. బ్రహ్మనాయునికి పూర్వమే మూడు వేల సంవత్సరాల క్రితం ఇక్కడ కళలు, సాహిత్యం, సామాజిక ఐక్యత ఫరడవిల్లిందన్నారు. ఇప్పటి తరాలకు పల్నాటి గత చరిత్ర గొప్పతనాన్ని తెలిపే విధంగా సాహితివేత్తలు, కవులు, రచయితలతో ఒక ప్రత్యేక కమిటి ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాచర్లలో "పల్నాడు చరిత్ర కాంగ్రెస్" పేరిట రెండు రోజుల పాటు సభలను నిర్వహించేందుకు రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. ఈ సభలకు వివిధ ప్రాంతాల నుండి సాహితివేత్తలు, కవులు, కళాకారులు ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. రాజకీయాలు, కులమతాలకు అతీతంగా జనవరి చివరి వారంలో ఈ సభను నిర్వహించబోతున్నట్లు చెప్పారు. పల్నాడు చరిత్రపై పరిశోధన గ్రంథాన్ని రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఇటువంటి చారిత్రక కార్యక్రమాల్లో పాల్గొని భావితరాలకు పల్నాటి గొప్పతనాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్, రిటైర్డు ఎంఈవో వేముల నాగయ్య, సాహితివేత్తలు వైకెఎచ్ మోహన్రావు, బెజ్జంకి జగన్నాథాచార్యులు, పావులూరి సతీష్బాబు, కేళం ఆదినారాయణ, పోలే కిరణ్కుమార్, ఉప్పుతోళ్ల రమేష్, గాదె కిరీటిరెడ్డి, జక్కా శ్రీనివాసరావు, లెక్చరర్ రత్నకుమారి, ఓరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సేవా పథకం ఉత్తమ పురస్కారాల కార్యక్రమం

**మంగళగిరి డిసెంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ సెల్ వారి ఆధ్వర్యంలో ఈరోజు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమావేశం మరియు విశ్వవిద్యాలయ స్థాయి ఉత్తమ కార్యక్రమ నిర్వహణ అధికారులు మరియు ఉత్తమ వాలెంటర్స్ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించినట్లు యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి దివ్య తేజోమూర్తి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు హాజరై జాతీయ సేవా పథకం సేవల ప్రాధాన్యతను, విలువల గురించి,సామాజిక బాధ్యతల గురించి చెప్పారు.అంతే కాకుండా సమసమాజ నిర్మాణం లో కీలక పాత్ర వహిస్తుందని, భావి తరాలకు విలువలు, ఉన్నతమైన మార్గం నిర్దేశాలు అందించడంలో జాతీయ సేవా పథకం ముందుంటుందని చెప్పారు.ప్రత్యేక అతిథిగా రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ అధికారి ప్రొఫెసర్ మద్దినేని సుధాకర్ (వెలగపూడి, ఆంధ్రప్రదేశ్) పాల్గొని యువత సేవాభావంతో, క్రమశిక్షణతో సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, అదే విదంగా ప్రత్యేక శిబిరాల ద్వారా గ్రామ అభివృద్ధి కి తోడ్పాడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ స్థాయి జాతీయ సేవా పథకం ఉత్తమ కార్యక్రమ నిర్వహణ అధికారులుగా డాక్టర్ డి ధాత్రి కుమారి ( ప్రభుత్వ మహిళా కళాశాల, గుంటూరు), డాక్టర్ జె సుబ్బారావు (చేబ్రోల్ హనుమయ్య ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాటికల్ సైన్స్), డాక్టర్ యం దాసు (శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె), శ్రీ సి హెచ్ అంకప నాయుడు ( విజ్ఞాన్ డిగ్రీ కళాశాల), శ్రీ ఎస్ శంకరయ్య (వి జె డిగ్రీ కళాశాల, మంగళగిరి), డాక్టర్ పి శ్రీనివాసులు ( ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేబ్రోలు), ఉత్తమ ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్ల గా సి హెచ్ ఐశ్వర్య ( టి జె పి ఎస్ కళాశాల, గుంటూరు), బి సంజన, నిర్మల కళాశాల అఫ్ ఫాంసి), సి హెచ్ కార్తి కేయ శ్రీరామ్ (నిర్మల ఫాంసి కళాశాల), జి తిరుపతి కళ్యాణ్ (యూనివర్సిటీ ఆర్కిటెచర్ కళాశాల), ఎస్ కె షరీన్ (టి జె పి ఎస్ కళాశాల, గుంటూరు), ఎస్ కె మస్తాన్ వలి ( యూనివర్సిటీ ఫాంసి కళాశాల) . వారి సేవలను అభినందిస్తూ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ రెక్టార్ ఆర్ శివ రామ్ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం, ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవి కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె వీరయ్య, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం సురేష్ కుమార్, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి పి సత్య పాల్ కుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి హెచ్ లింగరాజు, ఫాంసి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె తేజో మూర్తి గారు మరియు గుంటూరు జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్,ఎన్ ఎస్ ఎస్ విభాగ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ కె కోటేశ్వరరావు మరియు యూనివర్సిటీ ప్రోగ్రాం అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు




## నూతన సంవత్సర వేడుకలు

# ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**చల్లపల్లి డిసెంబర్ 30 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, కృష్ణాజిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు గారి సూచనల ప్రకారం 2026 నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ బాధ్యతాయుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా, చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వకూడదని కోరారు. చల్లపల్లి సర్కిల్ పరిధిలో గల చల్లపల్లి, ఘంటశాల మరియు మోపిదేవి మండలాల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల సమక్షంలో నూతన సంవత్సరానికి ప్రశాంత వాతావరణంలో స్వాగతం పలుకుదాం శ్రీ. కె. ఈశ్వరరావు, సి. ఐ, చల్లపల్లి సర్కిల్ చల్లపల్లి సర్కిల్ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2026 వ సంవత్సరంలో ప్రజలందరూ క్షేమంగా, సురక్షితంగా, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో నూతన విజయాలు, సంతోషాలు నింపాలని కోరడమైనది.నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా సూచనలు:1) 2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చల్లపల్లి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా, నిబంధనలకు లోబడి వేడుకలు జరుపుకోవాలని, నూతన సంవత్సర వేడుకలలో పాల్గొనేవారు పోలీసు వారి యొక్క నియమ నిబంధనలు పాటిస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని కోరడమైనది.2) బహిరంగ ప్రదేశాలలో కేకులు కట్ చేయడం, అశ్లీల నృత్యాలు చేయడం, బహిరంగంగా పార్టీలు నిర్వహించడం, అనుచితమైన లేదా చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాము.3) బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడటం, పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లు/డీజేలు వాడరాదు. హాస్పిటల్స్, వృద్ధాశ్రయాలు వంటి సున్నితమైన ప్రాంతాల్లో అధిక శబ్దంతో ప్రజా శాంతి భంగం చేయకుండా ఉండాలి. అంతేకాకుండా వేడుకల పేరుతో మందు గుండు సామాగ్రిని కాల్చడం ప్రదర్శించడం చేస్తే చర్యలు తప్పవు.4) ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసి ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది మరియు మద్యం మత్తులో డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి కార్యకలాపాలు చేస్తే ఉపేక్షించమని, అంతే కాకుండా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, సర్కిల్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారిపై, వారికి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రుల పైన, వాహన యజమానుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది.5) నూతన సంవత్సరం సంబరాల సందర్భంలో డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు చేపట్టబడతాయని, అధిక మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని సదరు విషయమును ప్రజలందరూ గమనించి పోలీసు వారికి సహకరించగలరు.6) డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం నుండి చల్లపల్లి సర్కిల్ పరిధిలో పోలీసు పికెట్స్, గస్తీ బృందాలను ఏర్పాటు చేయడం, అన్ని ముఖ్య కూడళ్ళలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలు లేదా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుంది.

ప్రజల నుండి సహకారం: నూతన సంవత్సర వేడుకలను చల్లపల్లి సర్కిల్ పరిధిలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, వేడుకల పేరుతో నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం తప్పదని, చల్లపల్లి సర్కిల్ పరిధిలో గల ప్రజలందరూ స్థానిక పోలీసులకు సహకరించి, నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరడమైనది.

# వైసీపీకి ప్రాణసంకటంగా పీపీపీ

**విజయవాడ, డిసెంబర్ 30, (లక్ష్యం న్యూస్).**

ఆంధ్రప్రదేశ్లో కొత్తగా నిర్మిస్తున్న వైద్య కళాశాలల నిర్వహణపై పీపీపీ విధానం ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీనిని ప్రైవేటీకరణ గా అభివర్ణిస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం , పార్లమెంటరీ కమిటీల నుంచి ఈ విధానానికి లభిస్తున్న మద్దతు వైసీపీని ఇరకాటంలోకి నెట్టింది.ఏపీలో పది కొత్త మెడికల్ కాలేజీల నిర్వహణకు పీపీపీ విధానాన్ని అమలు చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై వైసీపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతోంది. ఇప్పటికే కోటి సంతకాల సేకరణతో ప్రజల్లోకి వెళ్లిన వైసీపీ, ఇది పేదల వైద్యానికి తీరని ద్రోహమని ఆరోపిస్తోంది. అయితే, ఈ పోరాటంలో ఆ పార్టీకి ఇప్పుడు స్వంత ఎంపీల నుంచి, అటు కేంద్రం నుంచి అనూహ్య సవాళ్లు ఎదురవుతున్నాయి. వైద్య విద్యలో పీపీపీ విధానం మేలని పార్లమెంటరీ స్థాయి సంఘం స్పష్టమైన సిఫార్సులు చేసింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ కమిటీలో వైసీపీ ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి సభ్యుడిగా ఉన్నారు. ఈ అంశంపై టీడీపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టిన గురుమూర్తి.. తాము పీపీపీని కేవలం కొత్త ప్రాజెక్టులకే సూచించామని, ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని వివరణ ఇచ్చారు. అయితే, కమిటీ నివేదికపై సంతకం చేసిన తర్వాత ఇప్పుడు బయట వ్యతిరేకించడం రాజకీయంగా వైసీపీకి కొంత ఇబ్బందికరంగా మారిందిపీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తున్న వైసీపీకి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రభుత్వానికి రాసిన లేఖ రూపంలో పరోక్షంగా గట్టి కౌంటర్ ఇచ్చారు. పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదని, ఇది మౌలిక సదుపాయాల వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన సమర్థించారు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టులకు వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద 30 నుంచి 40 శాతం వరకు మూలధన సబ్సిడీని కేంద్రం అందిస్తుందని, నిర్వహణ వ్యయంలోనూ 25 శాతం భరిస్తామని ఏపీ ప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో వైసీపీ చేస్తున్న అవినీతి ఆరోపణలు తేలిపోయినట్లయింది. ఇప్పుడు పీపీపీ విధానాన్ని వైసీపీ వ్యతిరేకిస్తే బీజేపీపైనా ఆరోపణలు చేసినట్లే. కేంద్రంపై కూడా యుద్ధం చేసినట్లే. ఢిల్లీ స్థాయిలో బీజేపీతో సఖ్యతగా ఉంటూ, రాష్ట్రంలో మాత్రం అదే బీజేపీ మద్దతు ఇస్తున్న విధానాలను వ్యతిరేకించడం వైసీపీకి సవాలుగా మారింది. ఇప్పటికి ఇప్పుడు బీజేపీని వ్యతిరేకిస్తూ వైసీపీ ఉద్యమాలు చేసే పరిస్థితుల్లో లేదు. అందుకే ఈ నిందను కేవలం చంద్రబాబుపైకి నెట్టేందుకే వైసీపీ మొగ్గు చూపుతోంది. అయితే ఇప్పుడు వెనక్కి తగ్గితే వైసీపీ పోరాటం నవ్వుల పాలవుతుంది. అందుకే పీపీపీ విధానం ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందదని, మేనేజ్మెంట్ కోటా సీట్లను రూ. 60 లక్షల వరకు అమ్ముకుంటారని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ భావిస్తోంది. ఇప్పటికే గవర్నర్కు వినతిపత్రం ఇచ్చిన వైసీపీ, అవసరమైతే కోర్టులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతోంది. మొత్తం మీద, ఒకవైపు కేంద్రం నుంచి 40% సబ్సిడీ హామీ , పార్లమెంటరీ కమిటీ క్లీన్ చిట్ ఉండటంతో, వైసీపీ చేస్తున్న ప్రైవేటీకరణ ప్రచారం క్షేత్రస్థాయిలో తేలిపోతోందన్న భావన వ్యక్తమవుతోంది.

